



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 145 | శుక్రవారం 4 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 145 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 4 FRIDAY JUNE 2025 PAGES : 8 Rs :2-00


## ఇండియాలో 2500 రాజకీయ పార్టీలా..?

### షాక్‌లో ఘనా అధ్యక్షుడు



విదేశీ పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ, గురువారం ఘనా పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిం చారు. ఈ ప్రసంగంలో ఆయన ప్రజాస్వామ్యం ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశాన్ని ప్రజాస్వామ్యానికి తల్లిగా అభివర్ణించిన మోదీ, ప్రజాస్వామ్య వ్యవస్థలో భావ వ్యక్తీకరణ, చర్చల ఆవశ్యకత గురించి వివరించారు.మోదీ తన ప్రసంగాన్ని ఇంగ్లీషులో కొనసాగిస్తూ, భారతదేశంలో 2,500కి పైగా రాజకీయ పార్టీలు ఉన్నాయని చెప్పగానే, ఘనా పార్లమెంటు సభ్యులు ఆశ్చర్యంతో చిరునవ్వులు చిందించారు. దీనిపై ప్రధాని స్పందిస్తూ, నేను మళ్ళీ చెబుతున్నాను, ఇండియాలో 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయని నొక్కి చెప్పారు. నిజమైన ప్రజాస్వామ్యం చర్చను ప్రోత్సహిస్తుంది. ఇది ప్రజలను ఏకం చేస్తుంది, గౌరవానికి మద్దతు ఇస్తుంది, మానవ హక్కులను ప్రోత్సహిస్తుందని మోదీ అన్నారు."హమారే లియే లోక్తంత్ర వ్యవస్థ నహీ, సంస్కార్ హై" అని హిందీలో చెప్పిన ప్రధాని, ఆ వాక్యాన్ని మాకు ప్రజాస్వామ్యం అనేది ఒక వ్యవస్థ మాత్రమే కాదు, అది మా సంస్కారమని ఆంగ్లంలో అనువదించారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు బలం చేకూర్చే విధంగా దేశంలోని విస్తారమైన వైవిధ్యాన్ని ప్రస్తావించారు. వివిధ రాష్ట్రాలను పాలిస్తున్న 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ విశాల హృదయాలతో స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని పేర్కొన్నారు.ఇదే స్ఫూర్తి.. భారతీయులు ఎక్కడికి వెళ్ళినా సులభంగా కలిసిపోవడానికి సహాయపడుతుందని మోదీ తెలిపారు. ప్రధాని ప్రసంగం అనంతరం, ఘనా పార్లమెంట్ స్పీకర్ అల్బన్ కింగ్స్‌ఫోర్డ్ సుమనా బాగ్బిన్ కూడా 2,500 రాజకీయ పార్టీల సంఖ్యను పునరావృతం చేయడంతో సభలో నవ్వులు పూశాయి. ఈ ప్రసంగం భారత్-ఘనా సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.

## కుప్పంకు ఎయిర్ పోర్టు రానుంది...

# నియోజకవర్గంలో అన్నీ ఏసీ బస్సులే తిప్పుతాం: సీఎం చంద్రబాబు



కుప్పం: ప్రభుత్వ పరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ఎంత ముఖ్యమో, వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పాలనతో పాటు పార్టీ కార్యక్రమాలకు తాను సమాన ప్రాధాన్యత ఇస్తున్నానని, ఇదే స్ఫూర్తితో కార్యకర్తలు కూడా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుప్పం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు."సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచారం" అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని, దీని ద్వారా ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని చంద్రబాబు తెలిపారు. "అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే, ఆ టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే. నేతలు అటూ ఇటూ మారుతున్నారేమో కానీ, కార్యకర్తలే శాశ్వతంగా ఉంటారు" అని అన్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్లలో కోతలు విధించారని, కానీ తాము అర్హులందరికీ పెన్షన్లు అందిస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు.కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్టు చంద్రబాబు వెల్లడించారు. భవిష్యత్తులో కుప్పంకు ఎయిర్‌పోర్ట్ రానుందని, నియోజకవర్గంలో కేవలం ఏసీ ఎలక్ట్రిక్ బస్సులే నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 100 శాతం సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలని, మల్లప్పకొండ వంటి ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. హంద్రీ-నీవా జలాలతో కుప్పంలో కరవు అనే మాటే లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా పార్టీ నేతలకు చంద్రబాబు గట్టి హెచ్చరిక జారీ చేశారు. ప్రజలకు మేలు చేసే వారే తనకు దగ్గరగా ఉంటారని, ఎవరైనా ప్రజా వ్యతిరేకత మూటగట్టుకుంటే వారిని నిర్మొహమాటంగా పక్కన పెడతానని స్పష్టం చేశారు. ఈ ఫార్ములా కేవలం కుప్పానికే కాదని, రాష్ట్రవ్యాప్తంగా వర్తిస్తుందని తేల్చిచెప్పారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం పూర్తి చేయాలని, పార్టీ పట్ల సానుకూల దృక్పథాన్ని పెంచాలని కార్యకర్తలకు ఆయన లక్ష్యం నిర్దేశించారు.

# ఏపీలో బీజేపీ మార్క్ రాజకీయం

### మారుతున్న లెక్కలు, తాజా డిమాండ్లు..



అమరావతి: ఏపీలో రాజకీయాలు కొత్త మలుపు తీసుకుంటున్నాయి. కూటమి పార్టీలు సొంతంగా బలం పెంచు కోవటం పైన ఫోకస్ చేస్తున్నాయి. ఏడాది పాలన పైన టీడీపీ నేతలు తొలి అడుగు పేరుతో ప్రజల్లో కి వెళ్లారు. ఈ కార్యక్రమానికి బీజేపీ - జనసేన దూరంగా ఉన్నాయి. ఇటు జగన్ లక్ష్యంగా టీడీపీ వ్యూహాలు అమలు చేస్తోంది. జగన్ కౌంటర్ గా కార్యాచరణ అమలు చేస్తున్నారు. ఇదే సమయం లో బీజేపీ నేతలు ఏపీ కేంద్రంగా తీసుకుంటున్న నిర్ణయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కొత్తగా చేసిన నియామకాలతో పాటుగా తాజాగా చేస్తున్న డిమాండ్ల పైన కూటమిలో చర్చ మొదలైంది.కూటమిలో బీజేపీ పట్టు బిగిస్తోంది. ఢిల్లీ నేతల లక్ష్యాలకు అనుగుణంగా నిర్ణయాలు జరుగుతు న్నాయి. కూటమి నుంచి ఇప్పటికే బీజేపీకి రెండు రాజ్యసభ స్థానాలు దక్కాయి. ఒక ఎమ్మెల్సీ సీటును సొంతం చేసుకుంది. ఈ మూడు నియామకాల విషయంలో బీజేపీ ఎంపిక చేసిన అభ్యర్థుల విషయంలో టీడీపీ మద్దతు దారుల్లో భిన్నమైన చర్చ జరిగింది. కాగా, బీజేపీ ఏపీ చీఫ్ గా పని చేసిన పురందేశ్వరని తప్పించారు. ఆ స్థానంలో సుదీర్ఘ కాలంగా బీజేపీలో పని చేస్తున్న మాధవ్ కు అవకాశం కల్పించారు. ఈ నియామకం వెనుక పెద్ద వ్యూహామే ఉంది. ఏపీ నుంచి కేంద్ర మంత్రి గా ఉన్న శ్రీనివాస వర్మ, రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేసిన పాక సత్యనారాయణ, ఇప్పుడు మాధవ్ ఎంపిక ద్వారా పార్టీలో సుదీర్ఘకాలం పని చేసిన వారే. దీని ద్వారా గతం కంటే భిన్నంగా బీజేపీ తమ నిర్ణయాలు ఏంటో స్పష్టత ఇచ్చింది.ఏపీలో ఎంతో కాలంగా బీజేపీ రాజకీయంగా ఎదగాలని ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పుడు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని డిసైడ్ అయింది. ఏపీకి అమిత్ షా వచ్చిన సమయంలో పార్టీ నేతల కు ఇదే అంశాన్ని స్పష్టం చేసారు. కూటమిలో.. ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నా.. పార్టీ సొంతం గా బలం పెంచుకోవటం పైనే నేతలంతా నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేసారు. ఇక, బనకచర్ల విషయంలోనూ కేంద్రం తీసుకున్న నిర్ణయం పైన చర్చ జరుగుతోంది. కేంద్రానికి స్పష్టత ఇచ్చి ఈ ప్రాజెక్టు విషయంలో అనుమతులు సాధించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అనూహ్యం గా ఇదే సమయంలో బీజేపీ ఏపీ ఫ్లోర్ లీడర్ విష్ణు కుమార్ రాజు చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. అసలు బీజేపీ లేకపోతే.. ప్రభుత్వం ఈ స్థాయిలో విజయం సాధించేదా అంటూ ప్రశ్నించారు.అదే సమయంలో కూటమిలో తమ పార్టీకి కేటాయిస్తున్న 5 శాతం వాటాపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఉండటం, రాష్ట్రంలో బీజేపీ మద్దతు కూటమి విజయానికి కీలకమని ఆయన పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 5 శాతానికి మించి సీట్లు కావాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఈ సారి బీజేపీ సీరియస్ గా తీసుకుంటోంది. స్థానిక సంస్థల్లో కూటమి పార్టీగా ఎక్కువ సీట్లు సాధించటం .. గెలవాలనే లక్ష్యంతో ఉంది. అందులో భాగంగానే ఈ వ్యాఖ్యలు పార్టీ నేతలు చేస్తున్నట్లు స్పష్టం అవుతోంది. అదే విధంగా.. ఏపీలో పరిణామాలు.. పార్టీకి ప్రాధాన్యత పైన కేంద్ర నాయకత్వం ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తోంది. దీంతో, రానున్న రోజుల్లో బీజేపీ ఏపీ కేంద్రంగా మరిన్ని ఆసక్తి కర నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

## రాజధాని రెండో విడత భూ సమీకరణకు గ్రామసభలు



అమరావతి: రాజధాని అమరావతి కోసం రెండో విడత భూ సమీకరణకు అధికారులు గ్రామసభలు నిర్వహి స్తున్నారు. తాడికొండ మండల పరిధిలోని పాములపాడు, భేజాత్‌పురం, రావెల గ్రామాల్లో సభలు నిర్వహించిన ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారు.ఆయా గ్రామసభల్లో స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, గుంటూరు ఆర్డీవో శ్రీనివాస్ పాల్గొన్నారు. రాజధాని భూ సమీకరణకు రైతులు అంగీకారం తెలుపుతూనే తమ డిమాండ్లను అధికారుల ముందుంచారు. భూ సమీక రణతో తాము కూడా రాజధాని ప్రాంతంలో చేరతామని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రెండో విడత భూ సమీకరణకు రైతులు సానుకూలంగా ఉన్నారన్నారు. వారి డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు.

# కరేడు భూముల జోలికొస్తే చూస్తూ ఊరుకోం: వైఎస్ షర్మిల

- మూడు పంటలు పండే భూములను లాక్కోవద్దని ప్రభుత్వానికి డిమాండ్
- భూసేకరణ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని షర్మిల హెచ్చరిక



అమరావతి: నెల్లూరు జిల్లా కరేడులో ఇండోసోల్ కంపెనీ సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణపై ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పచ్చని పొలాలను నాశనం చేసి పరిశ్రమలు పెట్టాలనుకోవడం దారుణమని, కరేడు రైతుల భూముల జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ కంపెనీకి అనుమతులు ఇస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా ఊరినే ఖాళీ చేయించేలా భూములు కేటాయించాలని చూడటం అన్యాయమని పేర్కొన్నారు. ఈ మేరకు కరేడు రైతులు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. "కరేడు రైతులది బతుకు పోరాటం. ఊరిని చంపి పరిశ్రమ పెడతాం అంటే చూస్తూ ఊరుకునేది లేదు. కరేడు భూములు జోలికొస్తే రైతుల పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం. పచ్చటి పొలాల్లో ప్రజా అభిప్రాయం సేకరించకుండా భూ సేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గం. ఇది కూటమి ప్రభుత్వ నియంత పోకడకు నిదర్శనం. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండోసోల్ సోలార్ కంపెనీకి 8,458 ఎకరాలు దారాదత్తం చేస్తామనడం ద్రోహం. గత వైసీపీ ప్రభుత్వం షిరిడీ సాయి అనుబంధ కంపెనీకి అనుమతులు ఇస్తే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం భూ సేకరణకు కనీసం గ్రామ సభలు పెట్టలేదు. మూడు పంటలు పండే పచ్చటి పొలాల్లో పరిశ్రమ వద్దంటున్న రైతుల గోడు వినలేదు. ఇండోసోల్ కంపెనీకి అదనంగా భూములు కేటాయించి, ఊరినే ఖాళీ చేయించాలని చూస్తున్నారు. శాంతియుత ఉద్యమం చేసే కరేడు గ్రామ ప్రజలను నిర్బంధించడాన్ని, అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. వెంటనే భూసేకరణకు ఇచ్చిన నోటిఫిషన్ ను రద్దు చేయండి. సోలార్ ప్లాంట్ ఏర్పాటుపై కరేడు గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తీసుకోండి. గ్రామ సభలు నిర్వహించండి. రైతుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించండి. పరిశ్రమల ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు... అలా అని రైతుల శవాల మీద అక్రమంగా భూసేకరణ చేయాలని చూస్తే మాత్రం సహించేది లేదు" అంటూ ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



# సిరిమాను సంబరాలు విజయవంతం



శ్రీకాకుళం
పాత శ్రీకాకుళం సిరిమాను కమిటీ సభ్యులు బుధవారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండల్కర్, జిల్లా ఎస్పీని కలిశారు. సిరిమాను ఉత్సవాలను ఎంతో విజయవంతంగా నిర్వహించేం దుకు అధికారులు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్‌ను పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించిన కమిటీ సభ్యులు% ముఖ్య శాఖల సమన్వయంతో సంబ రాలు ప్రశాంతంగా జరిగాయన్నా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సిరిమాను సంబరాలు సజావుగా ముగిశాయన్నారని అన్నారు. కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. తరువాత ఎస్పీని కలిసి పోలీసులు ఇచ్చిన సూచనల మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల భద్రతకు పెద్దగా ఇబ్బంది లేకుండా ఉత్సవాలు నిర్వహించగలిగామని కమిటీ సభ్యులు వివరించారు. ఎస్పీ కూడా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చినా పోలీసుల సహకారంతో సిరిమాను ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. కలెక్టర్, ఎస్పీని కలిసిన వారిలో కమిటీ అధ్యక్షుడు డిపి దేవ్, ముఖ్య సలహాదారు రామలింగేశ్వర స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క శంకర రావు, కార్యదర్శి మావూరు శేఖర్, కల్లేపల్లి సోంబాబు, కర్రి రంగాజీ దేవ్, అదపాక రాంబాబు పాల్గొన్నారు.

# చేయి చేయి కలుపుదాం డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం



బాపట్ల,జూలై 03 (రాయల్ జర్నలిజం)జాతీయ డెంగ్యూ వ్యాధి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం డెంగ్యూ మాసోత్సవ ర్యాలీ ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ని శ్రీమతి ఎస్ విజయమ్మ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా అధికారులతో కలిసి పట్టణంలో ప్రజల కు డెంగీ వ్యాధి నివారణ పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ని ఎస్ విజయమ్మ మాట్లాడుతూ ఈ నెల 30వ తారీకు వరకు డెంగ్యూ వ్యాధి నివారణ మాసోత్సవం నిర్వహిస్తామని,పజలకు డెంగ్యూ వ్యాధి పట్ల దోమల నివారణ, దోమ కాటు నుంచి రక్షణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్యల గురించి, ప్రతి శుక్రవారం ఫ్రైడే – డ్రైడే గా పాటించి పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఇంటి పరిసరాలు దోమలు పెరగకుండా, తదుపరి విషయాల గురించి ప్రజల కు తెలియపరిచారు. 1.దోమ పుట్టకూడదు 2.దోమ కాటు నుంచి రక్షణ పొందాలి, దోమతెరలు వాడి డెంగ్యూ వ్యాధి భారాన్ని తగ్గించి ప్రాణాలను కాపాడుకుందామని ఆమె తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో వైద్య అధికారులు మౌనిక, త్రివేణి, కళ్యాణ్ మరియు బాపట్ల జిల్లా మలేరియా సిబ్బంది, సబ్ యూనిట్ అధికారులు శ్రీనివాసరావు, కృష్ణయ్య, ఖదీర్, బాపట్ల పట్టణ హెల్త్ సూపర్వైజర్ జూగుంట. రాంబాబు ,హెల్త్ విజిటర్లు సుధారాణి ,అన్నపూర్ణ, జిల్లాలో ఉన్న హెల్త్ అసిస్టెంట్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# పిజి ఆర్‌ఎస్ అర్జీలను నిబంధన అనుసరించి పరిష్కరించాలి



బాపట్ల,జూలై 03 (రాయల్ జర్నలిజం ) పీజీ ఆర్ఎస్ అర్జీలను నిబంధన అనుసరించి పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం సి జి ఓ చిన్నారావు అమరావతి నుంచి గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా పిజిఆర్ఎస్ పై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 3,046 మంది అర్జీదారుల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టామన్నారు. ప్రతి సోమవారం జరిగే పిజి ఆర్ఎస్ గాకుండా దివ్యాంగులు, ఎస్టీలకు న్యాయం చేయాలనే దృక్పథంతో ప్రతి నెల నాలుగో శుక్రవారం ప్రత్యేక పి జి ఆర్ ఎస్ నిర్వహిస్తున్నామన్నారు. అర్జీదారులు ఇబ్బందులు పడకుండా ప్రతివారం ఉచితంగా వారికి కడుపునిండా భోజనం పెడుతున్నామన్నారు. ప్రతిరోజు అర్జీలు స్వీకరించడానికి కలెక్టరేట్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని, అర్జీల పరిష్కారంపై పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. పి జి ఆర్ ఎస్ సమర్థంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, క్షేత్రస్థాయిలోని అధికారులు లోపాలు సవరించుకోవాలని ఆదేశించారు. అధికారులు మీ పద్ధతి మార్చుకొని పనిచేయాలన్నారు. అధికారులు చురుగ్గా పనిచేస్తే గ్రామాలు, మండలాల్లో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. మీ చేతకానితనం, పనితీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు రానివద్దన్నారు. మండల, క్షేత్ర స్థాయి అధికారుల పని తీరు సరిగాలేదని సీఎంఓ సి జి ఓ చిన్నారావు అన్నారు. పి జి ఆర్ ఎస్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడండి, సమస్యను క్షుణ్ణంగా తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. తదుపరి అర్జీదారులతో అధికారులు స్వయంగా మాట్లాడాలని ఆయన ఆదేశించారు. మార్టూరు మండలంలో 431అర్జీలు రాగా, 86 మంది నుంచి అభిప్రాయ సేకరణ చేశామన్నారు. ఆ మండలంలో 56% సరిగా స్పందించడం లేదని అధికారులపై ఫిర్యాదు చేశారని తెలిపారు. ముఖ్యంగా రెవిన్యూలో సర్వేయర్ల పనితీరు సరిగా లేదని, వారంతా పద్ధతి మార్చుకోవాలని ఆయన సూచి ంచారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, పిజి ఆర్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పదవి విరమణ పొందిన తహాశీల్దార్



కర్లపాలెం,జులై 03(రాయల్ జర్నలిజం)
తహాశీల్దార్ సుందరమ్మ ను కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించిన ఆర్ డి ఓ గ్లోరియా, కర్లపాలెం తహాశీల్దార్ పాషా ,బాపట్ల తహాశీల్దార్ సలీమా ,పిట్టలవానిపాలెం తహాశీల్దార్ డి.వెంకటేశ్వరరావు,ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు ,డిటి శ్రీదేవి మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నెరవేర్చాలి

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



బాపట్ల,జూలై 03 (రాయల్ జర్నలిజం )పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. పక్కా గృహ నిర్మాణాల లక్ష్యాలపై గృహ నిర్మాణ శాఖ డీఈలు, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో గురువారం ఆయన కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణాలలో పురోగతి లేకపోతే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. గృహ నిర్మాణాలలో పురోగతి కనిపించాలని, ప్రస్తుతం లెంటిల్ దశలో ఉన్నవి స్లాబ్ దశకు, స్లాబ్ వేసినవి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు 8,299 పక్క గృహాల నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. అందులో ఇప్పటివరకు 3,687 గృహాలు పూర్తిచేసిన విషయాలను అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగిలిన వాటిని ఎందుకు పూర్తి చేయలేదని మండల స్థాయి అధికారులను నిలదీశారు. మండలాల వారి నిర్దేశిత లక్ష్యాల పురోగతిపై ఆయన సమీక్షించారు. అధికారులు లక్ష్యాలను పూర్తి చేయకపోవుటకు గల కారణాలపై ఆరా తీశారు. అధికారులకు చార్జి మెమోలు ఇచ్చినప్పటికీ వారి పనితీరు లో ఎటువంటి మార్పు లేదని ఆయన అసహనం వ్యక్తపరిచారు. గృహ నిర్మాణ శాఖలకు సంబంధించి రాష్ట్రస్థాయిలో 17వ స్థానంలో ఉన్న జిల్లాను 23వ స్థానానికి దిగజార్చారని ఆయన మండిపడ్డారు. నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి గృహ నిర్మాణ శాఖ అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మండల ఈఇ లు, డి ఈ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు



కర్లపాలెం,జూలై 03(రాయల్ జర్నలిజం) కర్లపాలెం మండలం బుద్దాం,యాజలి గ్రామాలలోని మేకలకు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ శిబిరంను తెనాలి డిడి డాక్టర్ పద్మావతి ప్రారంభించారు. ఈ శిబిరం లో డాక్టర్ తహ అన్సారీ 1500 గొర్రెలు, మేకలకు నట్టల మందును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ రాజేష్, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు కర్లపాలెం,జూలై 03(డెల్టా దర్బార్) కర్లపాలెం మండలం బుద్దాం,యాజలి గ్రామాలలోని మేకలకు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ శిబిరంను తెనాలి డిడి డాక్టర్ పద్మావతి ప్రారంభించారు. ఈ శిబిరం లో డాక్టర్ తహ అన్సారీ 1500 గొర్రెలు, మేకలకు నట్టల మందును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ రాజేష్, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల,జులై 03 (రాయల్ జర్నలిజం) కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలోని 14,13 వార్డులలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే వివరించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన సూపర్ సిక్స్ పథకాల పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ దృష్టికి తీసుకువచ్చారు ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో అధ్వాన్నంగా ఉన్న రహదారుల పై గుంటలు పుడ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ సంవత్సరకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. 12 వేల కోట్లు ఖర్చు చేసి 20వేల కిలోమీటర్ల రోడ్లను బాగు చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చెత్త పన్నును రద్దుచేసి ప్రజలకు ఊరట కలిగించిన సంగతి గుర్తు చేశారు. 8.50 లక్షల మంది రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 13.5 వేల కోట్లు చెల్లించామన్నారు. కూటమి ప్రభుత్వం పరిపాలన ప్రారంభించిన ఏడాదిలోపే 9లక్షల 30 వేల కోట్ల రూపాయలు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వచ్చిందని ఇప్పటికే నిరుద్యోగుల కోసం డీఎస్సీ విడుదల చేశామని, అన్న క్యాంటీన్లు ప్రారంభించడం, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం, తల్లికి వందనం పథకం ద్వారా బడికి వెళ్లే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలలో రూ. 15 వేలు జమ చేయటం ఇప్పటికే జరిగిందని ఆగష్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించబోతున్నారని, అతి త్వరలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కూడా ఇస్తామని అన్నారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు మూడు విడతలుగా రూ. 20 వేలు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, బాపట్ల పట్టణం అద్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,14వ వార్డు నర్రా వీరాంజనేయులు,13వ వార్డు ప్రెసిడెంట్ బోయిన సాంబయ్య,క్లస్టర్ , యూనిట్ ,బూత్ ఇన్ ఛార్జ్ లు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆగస్టు 1 నుంచి 12వ వరకు కాకినాడలో జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్షిప్ పోటీలు..




కాకినాడ (రాయల్ జర్నలిజం)జూలై 3: ఆగస్టు 1 నుంచి 12వ తేదీ వరకు కాకినాడలో జరగనున్న జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్షిప్ పోటీలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్షిప్ పోటీల నిర్వహణకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాతో కలిసి రెవెన్యూ, క్రీడాభివృద్ధి, వైద్య ఆరోగ్యం, మున్సిపల్ కార్పొరేషన్, సమాచార పౌర సంబంధాలు, ఆర్ అండ్ బి, ఏపీఈపీడీసీఎల్, హాకీ ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..ఆగస్టు 1 నుంచి 12వ తేదీ వరకు కాకినాడలో జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్షిప్ పోటీలు కాకినాడ క్రీడా మైదానం ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్ లో జరగనున్నాయన్నారు. ఈ ఛాంపియన్షిప్ పోటీల్లో దేశ వ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి సుమారుగా 500 మంది క్రీడాకారులు, 200 మంది సహాయక సిబ్బంది హాజరువుతారని ఆయన తెలిపారు. ఈ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సక్రమమైన వసతి, భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుద్ధ్యం, తాగు నీరు వసతులను మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య శిబిరంతో పాటు ఒక మెడికల్ అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా క్రీడ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాస కుమార్, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, డీఎం అండ్ హెచ్ఓ జె.నరసింహ నాయక్, సీపీవో పి.త్రినాథ్, హాకీ ఆంధ్ర ప్రదేశ్ సెక్రటరీ జి హర్షవర్ధన్, జాయింట్ సెక్రెటరీ బి.రవి రాజు, సెట్రాజ్ సీఈవో మల్లికార్జునరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య భద్రతకు నమ్మకమైన కేంద్రంగా జిజి హెచ్....

## కాకినాడ జిజిహెచ్‌లో రివ్యూ ఓపి సేవలు ప్రజలకు వరం: సూపరింటేండెంట్ డాక్టర్ లావణ్య కుమారి



కాకినాడ, (రాయల్ జర్నలిజం)జూలై 3: ప్రజల వైద్య ఆరోగ్యాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకుని, కాకినాడ ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రి (జిజిహెచ్)లో జరుగుతున్న రెండవ పూట రివ్యూ ఓపి విధానం రోగులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. లావణ్య కుమారి తెలిపారు. గురువారం మధ్యాహ్నం ఆమె ఔట్ పేషెంట్ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వారి అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లావణ్య కుమారి మీడియాతో మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం ఆశయాలను ప్రతిబింబిస్తూ, రోగులకు ఒకేరోజులో రోగనిర్ధారణ, పరీక్షలు, మందుల పంపిణీ వంటి అన్ని వైద్య సేవలు అందించాలన్నదే మా లక్ష్యం. అందులో భాగంగానే మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు రెండవ పూట ఓపి నిర్వహిస్తున్నామని వివరించారు. అందుబాటులో ఉన్న రివ్యూ ఓపి ద్వారా ఉదయం వైద్యులను కలిసిన రోగులు డాక్టర్ సూచించిన పరీక్షల రిపోర్టులను మధ్యాహ్నం చూపించి అదేరోజు చికిత్స పొందే అవకాశం ఉందని. ఇది ముఖ్యంగా సుదూర ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎంతో ఉపయుక్తంగా మారుతుందని ఆమె అన్నారు. ఇప్పటి వరకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకే ఓపి సేవలు ఉండగా, నేడు రోగుల సంఖ్య పెరగడంతో పాటు, వైద్య అవసరాల దృష్ట్యా సాయంత్రం 4 గంటల వరకు సేవలు విస్తరించబడ్డాయని తెలిపారు. రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఆసుపత్రి సిబ్బంది అంకిత భావంతో పనిచేస్తున్నారు. డాక్టర్ లావణ్య కుమారి పర్యవేక్షణ లో ఆసుపత్రి అభివృద్ధి దిశగా వేగంగా పురోగమిస్తోంది. రోగుల అభిప్రాయాలను గౌరవించి, వారి అవసరాలను గుర్తించి వేగంగా స్పందించడంలో ఆసుపత్రి ముందడుగు వేస్తుందని పలువురు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఆశించిన ప్రజారోగ్య పరిరక్షణకు ఇది ఆదర్శంగా నిలుస్తుందని పలువురు రోగులు అభిప్రాయపడ్డారు.

# పేద విద్యార్థులకు కేటాయించిన 25 శాతం ఉచిత ప్రవేశాలను ఖచ్చితంగా పూర్తి చేయాలి



కాకినాడ (రాయల్ జర్నలిజం) జూలై 3: విద్యాహక్కు చట్టం, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రయివేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు కేటాయించిన 25 శాతం ఉచిత ప్రవేశాలను ఈ నెల 9వ తేదీ నాటికి ఖచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని, ఆదేశాలను పాటించని పాఠశాలపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి హెచ్చరించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యాహక్కు చట్టం- 2009, సెక్షన్ 12(1)సి క్రింద ప్రయివేట్ పాఠశాలలో పేద, బలహీన వర్గాల కుటుంబాల పిల్లలకు 25 శాతం సీట్లు ఉచిత ప్రవేశాలు కల్పించే అంశంపై చర్చించి, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన మూడు వారాలుగా జిల్లాలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ కు విద్యాహక్కు చట్టం క్రింద ఉచిత ప్రవేశాలు కల్పించిన తమ పిల్లలకు ప్రయివేట్ పాఠశాలలు ఏదోఒక కారణం చెప్పి ఉచిత ప్రవేశాలు నిరాకరిస్తున్నాయని ఆందోళన చెందుతూ తల్లిదండ్రుల నుండి పెద్ద సంఖ్యలో పిర్యాదులు అందాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అర్హత కలిగి, లాటరీలో కేటాయించిన ప్రతి పేద విద్యార్థికి ప్రయివేట్ పాఠశాలలు విద్యాహక్కు చట్టం, సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాల్సిందేనని ఆయన స్పష్టం చేసారు. ఈ నెల 10వ తేదీన జిల్లావ్యాప్తంగా పేరెంట్, టీచర్ సమావేశాలు జరుగుతాయని, పేద విద్యార్థులు తల్లికి వందనం పథకం ప్రయోజనాలు కోల్పోకుండా ప్రయివేట్ పాఠశాలలన్నీ ఈలోపున 9వ తేదీ నాటికి అర్హత కగిలిన వారందరికీ ఉచిత ప్రవేశాలు పూర్తి చేయాలని ఆదేశించారు. లాటరీలో కేటాయించిన ఏ విద్యార్థికి ఉచిత ప్రవేశం నిరాకరించినా, అందుకు స్పష్టమైన కారణాలతో సంబంధిత మండల విద్యాధికారికి ప్రయివేట్ యాజమాన్యాలు వివరణ సమర్పించాలని తెలిపారు. పాఠశాలలు తెలిపిన అభ్యంతరాలు, కారణాలను పునర్ పరిశీలించి, తిరస్కరించిన విద్యార్థులలో అర్హులను ఎంఈఓలు మరల ఆయా పాఠశాలలకు కేటాయిస్తారని, అటువంటి విద్యార్థులకు పాఠశాలలు తప్పని సరిగా 25 శాతం ఉచిత ప్రవేశాల క్రింద చేర్చుకోవలసిందేనని, ఈ ఆదేశాలను పాటించని ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు గైకోంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. విద్యాహక్కు చట్టం క్రింద ఉచిత ప్రవేశాలపై ప్రయివేట్ విద్యాసంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో చేస్తున్న సంప్రతింపులు, ఈ అంశంపై దాఖలైన కోర్టు కేసులపై తీర్పుల మేరకు ప్రభుత్వం ఏ తదుపరి ఉత్తర్వులు జారీ చేసినా అవి అమలులోకి వస్తాయని, ఈ లోపు ప్రస్తుతం అమలులో ఉన్న లా ఆఫ్ ది లాండ్ ను, ఆదేశాలను ఖచ్చితంగా పాటించాల్సిందేని, లేని పక్షంలో చర్యలను ఎదుర్కొన వలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో ప్రయివేట్ విద్యాసంస్థల ప్రతినిధులు యం.విజయకుమార్, సురేష్ లు మాట్లాడుతూ ఉచిత ప్రవేశాలలో ఎదురౌతున్న ఇబ్బందులపై చర్చించేందుకు ఏ జిల్లాలోను లేని విధంగా కాకినాడ జిల్లాలో ప్రయివేట్ విద్యాసంస్థలతో సమావేశం ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. 2022-23 నుండి గడచిన మూడేళ్లుగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉచిత ప్రవేశాలు కల్పిస్తు న్నామని, అయితే ఈ సంవత్సరం ఉచిత ప్రవేశాలపై నిర్ధిష్టమైన ఆదేశాలు జారీ కానందున యాజమాన్యాలు సంశయానికి గురౌతున్నాయని తెలిపారు. విద్యార్థుల అర్హత నిర్ణయంలో ఎదురౌతున్న ఇబ్బందులను కలెక్టరుకు వివరించారు. ప్రయివేట్ యాజమాన్యాలు తెలిపిన ఇబ్బందులు, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి సమర్పిస్తామని, ఈలోగా ఉచిత ప్రవేశాలు కొసాగించి ఈ నెల 9వ తేదీనాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు మరోమారు కోరారు. యాజమాన్యాలు తిరస్కరణకు చూపిన కారణాలను పరిశీలించి వాటిపై నివేదిక తనకు సమర్పిచాలని ఆయన ఎంఈఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఈఓ పి.రమేష్, సమగ్రశిక్షాభియాన్ ఎపిసి వేణుగోపాల్, యంఈఓలు, ప్రయివేట్ పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పి. వేమవరం లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చినరాజప్ప

పెద్దాపురం (రాయల్ జర్నలిజం) జూలై 3: పి.వేమవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న పెద్దాపురం నియోజకవర్గం శాసన సభ్యులు గౌ! శ్రీ "నిమ్మకాయల చినరాజప్ప" ,శ్రీ "నిమ్మకాయల రంగానాగ్" , పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ "సూరిబాబు రాజు" , సామర్లకోట మండలం తెలుగు దేశం పార్టీ ప్రెసిడెంట్ "ముసిరెడ్డి శ్రీరాములు" ,క్లస్టర్ ఇంచార్జి శ్రీ "తోటకూర శ్రీను" గ్రామ పార్టీ ప్రెసిడెంట్ "శ్రీపతి అప్పారావు" , నీటి సంఘం అధ్యక్షులు శ్రీ "ముసిరెడ్డి రాంబాబు" , ఉప సర్పంచ్ శ్రీ "మెడిది వీరప్రభాకరరావు" తెలుగు దేశం ఉప అధ్యక్షులు "మెడిది నూకరాజు" యూనిట్ ఇంచార్జీ "శ్రీపతి గోవిందరాజు" ,మండల నాయకులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొనీ కార్యక్రమన్నీ విజయవంతం చేయడం జరిగింది.




# ఘనంగా ఎస్వీఆర్ 107వ జయంతి వేడుకలు



కాకినాడ (రాయల్ జర్నలిజం) జూలై 3: విశ్వ నట చక్రవర్తి సామర్ల వెంకట రంగారావు 107వ జయంతి వేడుకలు స్థానిక ఐదు బిల్డింగుల వద్ద కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఎస్వీఆర్ విగ్రహానికి రాజ్య సభ సభ్యులు సానా సతీష్ బాబు హాజరై పూలమాలవేసి నివాళులర్పించారు. నటనా రంగంలో ఎనలేని ప్రశంసలు అందుకున్న ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని సిఫార్సు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు, కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్, సంఘ గౌరవ అధ్యక్షులు బసవా ప్రభాకర్ రావు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరంలు మాట్లాడుతూ అప్పటి అగ్ర హీరోలైన ఎన్టీఆర్, ఏఎన్నార్లకు పోటీగా ఉండి ఎస్వీఆర్ ప్రేక్షకుల మెప్పు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సద్భావన సంఘం కోశాధికారి రంగనాయకులు ఉపాధ్యక్షులు మాధవరపు పట్టాభి రామయ్య, సలాది మూర్తి, పి సేతు మాధవరావు, అడపా ప్రకాష్ నాయుడు, మాధవరపు తిరుమలరావు, సలాది శ్రీనివాస్ బాబు, ఉంగరాల బూరిబాబు, దామిశెట్టి శ్రీనివాస్, గొల్లపల్లి బాబి, తోట నవీన్, కొప్పిశెట్టి శ్రీను, ఆర్ రాజా, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్, జంక్షన్ బాబ్జి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కూటమిది అభివృద్ధి - వైసీపీది విధ్వంసం

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు



కాకినాడ (రాయల్ జర్నలిజం)జూలై 3: గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం విధ్వంసమే ఆలంబనగా పని చేసిందని, నేడు కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నదని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. గురువారం కాకినాడ సిటీ నియోజకవర్గం స్థానిక 9, 20 వ డివిజన్ల నందు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కొండబాబు పాల్గొన్నారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిపై ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు పరిచిన హామీలు, సంక్షేమం, అభివృద్ధి గురించి వివరిస్తూ స్వయంగా ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భయానకమైన వాతావరణం ఉండేదని, నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రశాంతత నెలకొందని, విధ్వంసం పాలైన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయకత్వంలో గాడిన పెట్టి వికాసం దిశగా పయనింప చేస్తున్నారని, సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికి వెళ్లి పలకరిస్తున్నప్పుడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తూ అభివృద్ధి కళ్ళ ఎదుట కనిపిస్తుందని ప్రజల వివరిస్తూ ఆనందం తెలియజేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వాసంశెట్టి చిట్టప్ప, చాపల ప్రశాంతి, నులుకుర్తి మోహన్, గౌరుసు వెంకట దుర్గారావు, ఆకుల దుర్గా ప్రసాద్ (జాన్ వేస్లీ), డొక్కాడ శ్రీను, కొప్పనాతి రవి వర్మ, పాలేపు నాగేశ్వరరావు, తల్లి బోయిన రాముడు, సూరంపూడి సురేష్, కట్టా సూర్యనారాయణ, వాసంశెట్టి సూర్యనారాయణ, అద్దంకి వీరబాబు, కొలిగెటి శ్రీను, డొక్కాడి రాజు, నులుకుర్తి వెంకన్నబాబు, నక్క అప్పారావు, కాలాడి ఏడుకొండలు, దేవానందం, వాసంశెట్టి సూర్య తేజ, అర్బన్ భాష, విసరపు ఆకాష్, పెంకె విజయ్ కుమార్, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, పంతాడి రాజు, చింతలపూడి రవి, బోనేపల్లి శ్రీనివాస్, బొడ్డు సద్గురు, తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ నటుడు ఎస్వీఆర్... జడ్పిటిసి కిట్టు




కాకినాడ రూరల్ (రాయల్ జర్నలిజం) జూలై 3: దేశం గర్వించదగ్గ విశ్వ నట చక్రవర్తి ఎస్వీ రంగారావుని కాకినాడ రూరల్ జెడ్పిటిసి రామకృష్ణ కిట్టు అన్నారు. స్థానిక ఐదు బిల్డింగుల సెంటర్ నాగమల్లి తోట ఎస్వీఆర్ జంక్షన్ వద్ద మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఆదేశాలతో వైసిపి నాయకులు ఎస్వీఆర్ 107 జయంతి సందర్భంగా ఎస్వీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు గోపిశెట్టి బాబ్జి పుల్ల చందు రావూరి వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ పౌరాణిక జానపద సాంఘిక చిత్రాల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకొని ప్రపంచ చలనచిత్ర విజయోత్సవ సభలో ప్రపంచంలో ఉత్తమ నటుడు అందుకున్న తొలి తెలుగు నటుడు సామర్ల వెంకట రంగారావు అని కొనియాడారు. ఆనాడు మాజీ మంత్రి కన్నబాబు ఈ సెంటర్లో ఎస్వీఆర్ విగ్రహం ఏర్పాటుచేసి కాకినాడ కీర్తిని పెంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఐ శ్రీను, కడియాల చిన్న, పల్లం రాజు, రాయుడు నాగేశ్వరరావు, జాన్ ప్రభు కుమార్, సురేష్, ఓబా శ్రీను, నల్ల రాణి శ్రీనివాస్, భువనేశ్వరి, కొల్లుబోయిన లక్ష్మి, తదితరవైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో క్లాస్‌మేట్ వేధింపులు.. కట్టుకున్న భర్త అనుమానం.. కఠిన నిర్ణయం తీసుకున్న వివాహిత

హైదరాబాద్: మహబూబాబాద్ జిల్లా ముల్కనూరులో విషాదకర ఘటన చోటు చేసుకుంది. భర్త అనుమానం, ప్రేమ పేరుతో యువకుడి వేధింపులు తట్టుకోలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఎలుకల మందు తిని ఆసుపత్రిలోతి చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనతో ఇద్దరు పిల్లలు తల్లిలేని వారయ్యారు. వివాహిత మృతిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.ఒకవైపు కట్టుకున్న భర్త అనుమానం, మరోవైపు ప్రేమిస్తున్నానంటూ యువకుడి వేధింపులు. ఓ వివాహిత జీవితాన్ని ఛిద్రం చేశాయి. ఇద్దరి మధ్య నలిగిపోయి.. మనోవేదనకు గురై కఠిన నిర్ణయం తీసుకుంది. వారి టార్చర్ తట్టుకోలేకఆత్మహత్య చేసుకుంది. ఈ హృదయ విదారక ఘటన మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ముల్కనూరులో బుధవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలుకు చెందిన శైలజకు ఎనిమిదేళ్ల క్రితం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ముల్కనూరుకు చెందిన ఏదుల సతీశ్‌కుమార్‌తో వివాహమైంది. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొన్నాళ్ల కిందట, శైలజతోపాటు చదువుకున్న ఆర్మీ ఉద్యోగి కె.శ్రీరామ్ పిండిప్రోలులో ఆమెకు తారసపడ్డాడు. అప్పటి నుంచి శ్రీరామ్ ఆమెను ప్రేమిస్తున్నాను అంటూ వేధించడం మొదలుపెట్టాడు. పిల్లలను వదిలి తన వద్దకు రావాలని ఒత్తిడి చేశాడు. ఈ విషయంపై గతంలో పిండిప్రోలులో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి శ్రీరామ్‌ను హెచ్చరించారు. అయినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు.శ్రీరామ్ వేధింపుల కారణంగా భర్త సతీశ్‌కుమార్ శైలజపై అనుమానం పెంచుకున్నాడు. శారీరకంగా, మానసికంగా ఆమెను వేధించడం మొదలుపెట్టాడు. రెండువైపుల నుంచి ఎదురైన ఈ వేధింపులతో శైలజ తీవ్ర మనోవేదనకు గురైంది. జూన్ 26న (బుధవారం) ఆమె ఎలుకల మందు తిని తీవ్ర అస్వస్థతకు గురైంది. తొలుత ఆమెను హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో మహబూబాబాద్‌లోని మరో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి (జూలై 1) ఆమె మరణించింది.తన కుమార్తె మరణానికి ఆమె భర్త ఏదుల సతీశ్‌కుమార్, పిండిప్రోలుకు చెందిన శ్రీరామ్ కారణమంటూ శైలజ తల్లి బుధవారం గార్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై రియాజ్‌పాషా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఘటనతో శైలజ జీవితం అర్ధాంతరంగా ముగియగా.. ఇద్దరు పిల్లలు తల్లిలేనివారయ్యారు. కాగా, శైలజ మృతితో ఆమె తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. తమ కుమార్తె చావుకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. స్పాట్‌లోనే ఎస్ఐ దుర్మరణం




సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకోగా.. ఈ ఘటనలో ఒక ఎస్ఐ ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రాజేశ్వర్ గౌడ్ చేరియాల్ వద్ద జరిగిన కారు-లారీ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.సంగారెడ్డి జిల్లా చేరియాల్‌గుట్ట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో హైదరాబాద్ ఫిల్మ్‌నగర్ ఎస్ఐ రాజేశ్వర్ గౌడ్ అక్కడికక్కడే మృతి చెందారు. బుధవారం రాత్రి అతివేగంగా లారీ ఎస్ఐ ప్రయాణిస్తున్న కారును ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఘటన వివరాల్లోకి వెళితే.. ఎస్ఐ రాజేశ్వర్ గౌడ్ ఫిల్మ్ నగర్ పీఎస్‌లో పని చేస్తున్నారు. ఆయన బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద బందోబస్తు విధులు నిర్వహించి తిరిగి స్వగ్రామం వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. రాజేశ్వర్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ దుర్ఘటనతో పోలీస్ శాఖలో విషాదఛాయలు అలుముకున్నాయి. అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. 1990 బ్యాచ్ పోలీస్ అధికారి అయిన రాజేశ్వర్ గౌడ్.. వారం రోజుల క్రితమే ఫిల్మ్ నగర్ పీఎస్‌లో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. కొత్త పోస్టింగ్‌లో చేరిన కొద్ది రోజులకే ఆయన యాక్సిడెంట్‌లో మరణించడం తోటి సిబ్బందిని తీవ్రంగా కలచివేసింది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఇక ఇటీవల హైదరాబాద్ బాలానగర్ ఫ్లైఓవర్ వద్ద తెల్లవారుజామున రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనల్లో ఒక వ్యక్తి మృతి చెందగా, ఒక ఎస్ఐ తీవ్రంగా గాయపడ్డారు. జులై 1న తెల్లవారుజామున 3:10 గంటల ప్రాంతంలో బాలానగర్ ఫ్లైఓవర్‌పై నడుచుకుంటూ వెళ్తున్న గుర్తు తెలియని ఒక పాదచారుడిని వేగంగా వస్తున్న ఒక కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాద స్థలంలో పంచనామా నిర్వహిస్తున్న సమయంలో ప్రొబేషనరీ సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) ఎస్ వెంకటేశంను అదే మార్గంలో వేగంగా వచ్చిన ఒక డీసీఎం వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎస్సై వెంకటేశంకు తీవ్ర గాయాలయ్యాయి, ఆయన రెండు కాళ్లు విరగ్గా.. వెంటనే తోటి సిబ్బంది ఆయన్ను సమీపంలోని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎస్సై వెంకటేశంకు జూన్ 30తో ఆరు నెలల ప్రొబేషనరీ కాలం ముగిసింది, జూలై నెలలో పోస్టింగ్ రానున్న నేపథ్యంలో ఈ ప్రమాదం జరగడం విషాదాన్ని నింపింది.సూర్యాపేట జిల్లా కోదాడ బైపాస్‌లోని దుర్గాపురం వద్ద కూడా ఇటీవల ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వస్తున్న ఒక కారు, రహదారిపై నిలిచివున్న లారీని వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలు మరిచిపోకము ందే.. తాజాగా సంగారెడ్డి జిల్లాలో మరో యాక్సిడెంట్ చోటు చేసుకున్న మరో ఎస్ఐ ప్రాణాలు కోల్పోయాడు.

# బరువు తగ్గడానికి జిమ్‌లో వర్కౌట్.. 37ఏళ్ల వ్యక్తి గుండెపోటుతో మృతి..

న్యూఢిల్లీ : హరియాణాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. హరిఫరీదాబాద్‌లోని బల్లభ్‌గఢ్‌లోని ఒక జిమ్‌లో వ్యాయామం చేస్తూ 37 ఏళ్ల వ్యక్తి గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. పంకజ్ శర్మ (37) వ్యక్త ఇఅకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. స్నేహితులు సీపీఆర్ చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. పంకజ్ 170 కిలోల బరువున్నాడు. బరువు తగ్గేందుకు అతడు గత 4 నెలలుగా రెగ్యూలర్‌గా జిమ్‌కు వెళ్తున్నాడు. రోజు మాదిరిగానే మంగళవారం ఉదయం కూడా జిమ్‌కి వెళ్లిన పంకజ్.. వర్కౌట్ చేస్తున్న సమయంలో హఠాత్తుగా కుప్పకూలాడు. అక్కడున్న వారు గమనించి సీపీఆర్ చేశారు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. కానీ, ఫలితం లేకపోయింది. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# సర్పంచ్, ఎంపిటిసి ఎన్నికలు.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన



హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో త్వరలోనే ఎన్నికల నగరా మోగనుందని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాది సెప్టెంబర్ 30లోపు పూర్తి చేయాలని హైకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది.తెలంగాణలో పల్లెల్లో త్వరలోనే ఎన్నికల జాతర మ్నొదలు కానుంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తదితరులు సీఎంను కలవగా.. వారితో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. త్వరలోనే రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గచ్చిబౌలి, బాగ్ లింగంపల్లిలోని తమ ట్రస్ట్ భవనాలకు పన్ను మినహాయింపు ఇవ్వాలని సీపీఎం నేతలు కోరగా.. ఈ విషయాన్ని పరిశీలిస్తానని సీఎం హామీ ఇచ్చారు. సేవాభావంతో పనిచేస్తున్నందున పన్ను మినహాయింపు ఇవ్వాలని సీపీఎం నేతలు కోరారు.కాగా, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు ఇటీవల కీలక తీర్పు వెలువరించింది. సెప్టెంబర్ 30, 2025లోపు సర్పంచ్ ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడం లేదంటూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పును వెలువరించింది. ప్రభుత్వం 30 రోజులు, ఎన్నికల సంఘం 60 రోజులు సమయం కోరినప్పటికీ న్యాయస్థానం 90 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. తెలంగాణలో సర్పంచుల పదవీకాలం 2024 ఫిబ్రవరి 1న ముగియగా, మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ఈ ఏడాది జనవరి 26న పూర్తయ్యింది.అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ, 50 శాతం రిజర్వేషన్లు మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం రిజర్వేషన్లపై తర్జనభర్జన పడుతోంది. చట్టప్రకారం బీసీలకు రిజర్వేషన్ ఖరారు కాకుంటే పార్టీ తరపున అయినా అమలు చేయాలని భావిస్తోంది. అందుకు కసరత్తు సైతం మ్నొదలుపెట్టింది. ఇక ఇటీవల హైకోర్టు తీర్పుతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వేగవంతం అయింది. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సైతం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక ప్రకటన చేయటంతో ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు సమరానికి సిద్ధమవుతున్నారు.

# ఛీ వీడసలు మనిషే కాదు..!

హైదరాబాద్: హైదరాబాద్ గచ్చిబౌలిలో ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనం ఒక దారుణ హత్యకు దారితీసింది. వనపర్తికి చెందిన హనుమంత్ నాయక్ అనే వ్యక్తిని కన్న కొడుకే దారుణంగా హతమార్చాడు. పూర్వీకుల ఆస్తిని అమ్మగా వచ్చిన డబ్బులను ఆన్‌లైన్ బెట్టింగ్‌లో పెట్టి పోగొట్టుకున్న కుమారుడు రవీందర్.. డబ్బు గురించి తండ్రి పదేపదే అడగడంతో తండ్రిని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో పొడిచి హత్య చేశాడు.తండ్రికి పిల్లలంటే ఊపిరి. తన రక్తం పంచుకు పుట్టిన పిల్లలకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలని ప్రతి తండ్రి కలలు కంటాడు. చెమటోడ్చి ఎంత సంపాదించినా.. ఎన్ని ఆస్తులు కూడబెట్టినా.. అన్నీ తన బిడ్డల కోసమే. తన ఇష్టాలు, సుఖాలు అన్నీ త్యాగం చేసి.. ప్రతి క్షణం తన పిల్లల సుఖం కోసమే కష్టపడితే.. చివరికి ఆ కడుపున పుట్టినోళ్లే కాలయములుగా మారుతున్నారు. అచ్చం అలాంటి ఓ దారుణమైన ఘటన హైదరాబాద్‌లో జరిగింది. పుట్టినప్పటి నుంచి కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న తండ్రిని.. క్షణికావేశంలో, కేవలం తన వ్యసనం కోసం కడతేర్చాడు ఓ పుత్రరత్నం. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన కాస్త ఆలస్యంగా వెలుగులోకి రాగా.. యావత్ సమాజాన్ని ఆలోచింపజేస్తోంది. మరి కన్నతండ్రినే కడతేర్చేంత కర్కషునిగా ఆ కొడుకును మార్చిన మహమ్మారి ఏదో కాదు ఆన్‌లైన్ బెట్టింగ్.వనపర్తికి చెందిన 38 ఏళ్ల హనుమంత్ నాయక్ కుటుంబంతో కలిసి హైదరాబాద్‌లో నివాసముంటున్నాడు. అయితే.. డబ్బులు అవసరమై.. వనపర్తిలో తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన స్థలాన్ని.. ఆరు లక్షల రూపాయలకు అమ్మేసి.. ఆ డబ్బును ఇంటికి తీసుకొచ్చాడు. ఈ డబ్బుతో తన అప్పే కట్టాలనుకున్నాడో.. కుటుంబం కోసం ఏమైనా చేయాలనుకున్నాడో.. భద్రంగా దాచాడు. కానీ.. ఇంట్లో హనుమంత్ నాయక్ కుమారుడు రవీందర్ కన్ను ఆ డబ్బు మీద పడింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసైన రవీందర్.. ఇంట్లో భద్రంగా ఉంచిన ఆరు లక్షల నుంచి ఏకంగా రెండున్నర లక్షలు నొక్కేశాడు. ఆ డబ్బును ఆన్‌లైన్ బెట్టింగ్‌లో పెడితే.. పూర్తిగా పోగుట్టుకుని చేతులు కాల్చుకున్నాడు. కొద్ది రోజులుగా హనుమంత్ నాయక్.. పోయిన డబ్బు గురించి కొడుకు రవీందర్‌ను అడుగుతూనే ఉన్నాడు. రవీందర్ మాత్రం.. "ఫ్రెండ్‌కి అవసరం ఉంటే ఇచ్చాను, త్వరలోనే తిరిగి ఇచ్చేస్తాడు" అంటూ కాలయాపన చేస్తూ వచ్చాడు. తండ్రి పదేపదే నిలదీయడంతో.. రవీందర్‌కు ఏమనిపించిందో ఏమో.. ఏ కొడుకు చేయకూడని ఆలోచన చేశాడు.తన స్నేహితుడు డబ్బు తిరిగి ఇస్తున్నాడని తండ్రి హనుమంత్ నాయక్‌ను నమ్మించి.. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఓ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడే.. తనతో తీసుకొచ్చుకున్న కత్తితో కన్నతండ్రి గొంతులో దారుణంగా పొడిచి హత్య చేశాడు. ఆ పై.. వెంటనే సోఫా కాలనీలో నివాసం ఉంటున్న తన బావ రమేష్ నాయక్‌కు ఫోన్ చేసి.. "తన తండ్రి పోడుచుకొని చనిపోయాడు" అని నాటకం మొదలుపెట్టాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి వెళ్లగా.. అప్పటికే హనుమంతు నాయక్



మృతి చెందాడు. అయితే.. మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చింది. దీంతో, రవీందర్ బావ రమేష్ నాయక్ వెంటనే గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న గచ్చిబౌలి పోలీసులు వెంటనే కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు రవీందర్‌ను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ప్రాథమిక విచారణలో ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనమే ఈ ఘాతుకానికి దారితీసిందని పోలీసులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం నిందితుడు రవీందర్‌ను రిమాండ్‌కు తరలించారు.కంటికి రెప్పలా కాపాడితే నిలబడలేని వయసులో ఊతకర్ర అవుతాడుకున్న కొడుకు.. పూర్తిగా రెక్కలు రాకముందే గొంతులే దిగే కత్తి అవుతాడని ఆ తండ్రి ఊహించలేకపోయాడు. బెట్టింగ్ భూతం ఒక జీవితాన్ని బలిగొనడమే కాకుండా, ఒక కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసి.. సమాజానికి ఒక చేదు పాఠంగా నిలిచింది.

# హైదరాబాద్‌లో మరో భారీ అగ్ని ప్రమాదం.. ఎగిసిపడుతున్న మంటలు, భయాందోళనలో స్థానికులు

హైదరాబాద్: హైదరాబాద్ కాటేదాన్ పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఇవాళ తెల్లవారుజామున తిరుపతి రబ్బర్ కంపెనీలో మంటలు చెలరేగాయి. రబ్బర్ ఉత్పత్తులు కావడంతో మంటలు వేగంగా వ్యాపించి దట్టమైన పొగ కమ్ముకుంది, దీంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే అక్కడకు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. అదృష్టవశాత్తు, ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు ధృవీకరించారు. హైదరాబాద్ నగరంలో మరో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కాటేదాన్ పారిశ్రామికవాడ నేతాజీ నగర్‌లోని తిరుపతి రబ్బర్ కంపెనీలో మంటలు చెలరేగాయి. ఇవాళ తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. మంటలు ఎగిసిపడటంతో దట్టమైన పొగ ఆ ప్రాంతమంతా కమ్ముకుంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు.ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి శ్రమిస్తున్నారు. ప్లాస్టిక్, రబ్బర్ ఉత్పత్తులు కావడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు ప్రాథమిక అంచనా. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని



అధికారులు అనుమానిస్తున్నారు. అగ్నిమాపక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు ధృవీకరించారు. అయితే ఈ ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఇక సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని పాశమైలారం పారిశ్రామికవాడలో ఉన్న సిగాచి రసాయన పరిశ్రమలో జూన్ 30న భారీ పేలుడు సంభవించిన సంగతి తెలిసిందే. తెలంగాణ చరిత్రలోనే అత్యంత విషాదకర పారిశ్రామిక ప్రమాదాల్లో ఒకటిగా ఈ ఘటన నిలిచింది. మైక్రో సెల్యులస్ పౌడర్ తయారు చేస్తున్న క్రమంలో బాయిలర్ నుండి వచ్చే వేడి గాలికి పైపులైన్ వ్యవస్థలో ఆటంకాలు ఏర్పడటంతో అధిక ఒత్తిడి వల్ల భారీ పేలుడు సంభవించిందని నిపుణులు గుర్తించారు. పాత బడిన మిషనరీ వాడటం, కనీస ప్రమాణాలు పాటించకపోవడం కూడా ప్రమాదానికి కారణాలని పోలీసుల ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.ఈ ఘటనలో ఇప్పటి వరకు 40 మంది కార్మికులు మరణించారు. మృతుల్లో బీహార్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఉన్నారు. చాలా మంది కార్మికులు దాదాపు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. 33 మందికి పైగా కార్మికులు గాయపడి చికిత్స పొందుతున్నారు. పేలుడు ధాటికి మూడు అంతస్తుల భవనం కుప్పకూలింది. భారీగా ఆస్తి నష్టం సంభవించింది. సిగాచి ఇండస్ట్రీస్ మరణించిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల ఎక్స్-గ్రేషియా ప్రకటించింది. క్షతగాతులకు పూర్తి వైద్య సహాయం అందిస్తామని హామీ ఇచ్చింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. రసాయన పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సిగాచి యాజమాన్యంపై కేసు నమోదు చేశారు.

# డేంజర్ లో 11 నదీ ప్రాంతాలు.. వార్నింగ్ లెవల్ మించి ప్రవహిస్తున్న ప్రాజెక్టులు..ట్విస్ట్ ఏంటంటే..?

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. కొన్ని చోట్ల ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకోగా.. మరికొన్ని చోట్ల నదులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. దేశవ్యాప్తంగా 11 నదీ ప్రాంతాలకు సంబంధించి నీటి మట్టాలు హెచ్చరిక స్థాయిని దాటాయని కేంద్ర జల కమిషన్ తెలిపింది. కానీ ముంపు ప్రమాదం ఏమి లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం 11 ప్రాజెక్టుల్లో నీటి మట్టం హెచ్చరిక స్థాయిలను దాటినప్పటికీ.. భారీ వరద వచ్చే అవకాశాలు తక్కువేనని చెప్పింది. అస్సాం, బీహార్, ఒడిశా, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లోని 12 ప్రదేశాలలో సాధారణం కంటే ఎక్కువ వరద ముంపు పరిస్థితులు ఉన్నట్లు వాటర్ కమిషన్ తెలిపింది. అస్సాం కరీంగంజ్‌లోని కుషియారా నది, జోర్హాట్‌లోని నీమతిఘాట్ వద్ద బ్రహ్మపుత్ర నది ఆందోళనకరమైన స్థాయికి చేరుకున్నట్లు నివేదిక విడుదల చేసింది. బీహార్ బాల్తారా వద్ద కోసి, బెనిబాద్ వద్ద బాగ్మతి, దుమారియాఘాట్ వద్ద గండక్‌లో నీటి మట్టాలు పెరిగినట్లు వాటర్ కమిషన్ గుర్తించింది. ఉత్తరప్రదేశ్ లోని నాలుగు ప్రదేశాలను నిశితంగా పరిశీలిస్తోన్నట్లు తెలిపింది. వాటిలో ఫతేఘర్, కచ్లా వంతెన వద్ద గంగా, ఎల్గిన్‌బ్రిడ్జ్ వద్ద ఘాగ్రా, ఖడ్డా వద్ద గండక్ నదులు హెచ్చరిక స్థాయిలను దాటినట్లు జల కమిషన్ తెలిపింది. ఒడిశా బాలేశ్వర్ జిల్లాలోని మథాని రోడ్ బ్రిడ్జి, సుబర్ణరేఖలోని రాజ్‌ఘాట్ వద్ద సాధారణ స్థాయి కంటే ఎక్కువగా నీటి మట్టాలు నమోదయ్యాయి. తమిళనాడులో, కావేరి నదిపై ముసిరి వద్ద నీటి మట్టం పెరిగిందని చెప్పింది. రుతుపవనాలు చురుకుగా ఉన్నప్పటికీ.. ఏ నదీ వాటి మునుపటి అత్యధిక వరద స్థాయిలను చేరుకోలేదని సిడబ్ల్యుసి తేల్చింది. ఆంధ్రప్రదేశ్, జార?ండ్, కర్ణాటక, ఒడిశా, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌తో సహా 10 రాష్ట్రాలలోని 23 ప్రదేశాలకు జలకమిషన్ ఇన్‌ఫ్లో అంచనాలను జారీ చేసింది. అల్మట్టి, నారాయణపూర్, తుంగభద్రతో సహా కర్ణాటకలోని ప్రధాన జలాశయాలకు అధిక ఇన్‌ఫ్లో ఉంటుందని తెలిపింది. ఒడిశాలోని రెంగలి రిజర్వాయర్, పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్ బ్యారేజీలకు సైతం భారీ ఇన్‌ఫ్లోలు ఉన్నట్లు తెలిపింది.



## మరో ఎయిర్ ఇండియా ఫ్లైట్‌కు తప్పిన భారీ ముప్పు..



న్యూఢిల్లీ : మరో ఎయిర్ ఇండియా విమానంలో పెద్ద సమస్య తలెత్తింది. ఢిల్లీ నుండి వాషింగ్టన్ డిసికి వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం ఇంధనం నింపుకోవడం కోసం వియన్నాలో ఆపివేశారు. ఈ సమయంలో, ఇక్కడ సాధారణ తనిఖీ చేసినప్పుడు, విమానంలో సాంకేతిక సమస్య ఉన్నట్లు తేలింది. దీంతో వియన్నా చేరుకున్న తర్వాత విమానం రద్దు చేస్తున్నట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. అయితే ఎటువంటి ప్రమాదం జరగలేదు. ప్రయాణీకులందరూ సురక్షితంగా ఉన్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. ఎయిర్ ఇండియా ప్రతినిధి విమానం గురించి పూర్తి సమాచారం ఇచ్చారు. "ఎయిర్ ఇండియా విమానం ఘా× 103 జూలై 2న ఢిల్లీ నుండి వాషింగ్టన్ ణజకి బయలుదేరింది. వియన్నా (ఆస్ట్రియా) చేరుకున్న తర్వాత, విమానంలో ఇంధనం నింపుతున్నారు. ఇక్కడ సాధారణ తనిఖీ సమయంలో, విమానంలో సాంకేతిక సమస్య ఉన్నట్లు తేలింది. దాన్ని సరిచేయడానికి మరింత సమయం పట్టింది. దీని కారణంగా, విమాన సర్వీసు రద్దు చేశాము" అని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు. విమానం రద్దు అయిన తర్వాత, ప్రయాణీకులందరికీ మరొక ఎంపిక ఇచ్చామని ఎయిర్ ఇండియా తెలిపింది. వారికి మరొక విమాన బుకింగ్ లేదంటే పూర్తిగా టికెట్ డబ్బు వాపసు ఇవ్వడం జరిగింది. ప్రయాణీకులు బస చేయడానికి హెూటల్ ఏర్పాట్లు కూడా ఎయిర్ ఇండియా చేసింది. విమానం సాంకేతిక సమస్య గురించి సమాచారం అందుకున్న తర్వాత, ప్రయాణీకులందరినీ సురక్షితంగా వియన్నాలోనే దింపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం ఘా×-171 ప్రమాదానికి గురైంది. విమానంలో ఉన్న 242 మందిలో 241 మంది మరణించారు. విశ్వాస్ కుమార్ రమేష్ అనే ఒక ప్రయాణీకుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ప్రమాదం తర్వాత, ఇప్పటివరకు ఎయిర్ ఇండియాకు చెందిన అనేక విమానాలు రద్దు అయ్యాయి. ఈ సంఘటన తర్వాత ఎయిర్ ఇండియా కూడా తన అన్ని విమానాలను తిరిగి తనిఖీ చేసింది. అయినప్పటికీ ఇలాంటి సంఘటనలు వెలుగు చూస్తుం డటం ప్రయాణికులను మరింత ఆందోళన కలిగిస్తోంది.

## ఐదేళ్లకే రైలెక్కి తప్పిపోయాడు.. కట్ చేస్తే.. 32 ఏళ్ల తర్వాత జరిగిన సీన్ ఇది!



అమరావతి : ఐదేళ్ల వయసులో రైలెక్కి వెళ్లిపోయాడో కుర్రాడు.. సీన్ కట్ చేస్తే 32 ఏళ్లకు తల్లిదండ్రుల ఆచూకీ వెతుక్కుంటూ సొంత ఊరికి తిరిగొచ్చాడు. అప్పటికే తల్లిదండ్రులు చనిపోయారని తెలిసి కన్నీరు పెట్టుకున్నాడు.. కర్నూలు జిల్లాలో జరిగిన ఈ రియల్ స్టోరీలో సినిమాను మించిన ట్విస్ట్‌లు ఉన్నాయి. ఆదోని వెంకన్నపేటలో తండ్రి జనార్ధన్, తల్లి, నానమ్మ రామాంజనమ్మతో కలిసి ఉండేవాడు వీరేష్. అయితే, తనకు ఐదేళ్ల వయసు ఉన్నప్పుడు ఆడుకుంటూ పొరపాటున రైలెక్కి తమిళనాడు రాజధాని చెన్నై వెళ్లానని చెబుతున్నాడు. అలా మూడేళ్ల వయసులో చెన్నై వెళ్లిన తనను రైల్వే పోలీసులు చేరదీశారని.. అక్కడే బోర్డింగ్ స్కూల్లో చేర్పించారు. కొంతకాలానికి చెన్నై నుంచి ముంబై వెళ్లి చదువుకున్నాడు. అక్కడే ఒక రెస్టారెంట్‌లో పనిచేస్తున్నాడు. అయితే మళ్లీ ఇన్నాళ్లకు తనది ఆదోని అని, తన తల్లిదండ్రులు, నాన్నమ్మ విషయం గుర్తుకొచ్చి సొంతూరుకు వచ్చాడు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజను కలిసి తన తండ్రి పేరు జనార్ధన్, నాన్నమ్మ పేరు అంజనమ్మ అని తెలియచేసిన వివరాల మేరకు స్పందించిన అధికారులు వీరేష్ తల్లితండ్రుల ఆచూకీ గుర్తించారు. వీరేష్ తప్పిపోయినప్పుడు అతని తండ్రి కుటుంబం టైలరింగ్ చేసుకుంటూ ఆదోని గౌలి పేటలో ఉండేవారు. ప్రస్తుతం కర్నూలులో ఉన్నారని అధికారులు గుర్తించి వారికి సమాచారం చేరవేశారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో వీరేష్ తన తల్లితండ్రులను కలుసుకుని కథ సుఖాంతం కావాల్సి ఉండగా ఇక్కడే అసలు ట్విస్ట్..విధి ఆడిన ఆటలో వీరేష్ ఒంటరిగానే మిగిలాడు. తనను కలవడానికి తల్లితండ్రులు వస్తారనుకున్న వీరేష్‌కు తీవ్రనిరాశ తప్పలేదు. తన మేనత్త లక్ష్మీ భర్త జగదీష్ వచ్చి అధికారుల సమక్షంలో వీరేష్‌ను కలిశాడు. వీరేష్ తల్లి పద్మ కిడ్నీ సమస్యతో చనిపోయిందని.. వీరేష్ తప్పిపోయాక అతని కోసం వెతికి వెతికి దొరకలేదనే బెంగతో 1997లో తండ్రి జనార్ధన్, ఆ తర్వాత 2011లో నాన్నమ్మ అంజనమ్మ కూడా చనిపోయారని చెప్పడంతో కన్నీరు పెట్టుకున్నాడు వీరేష్. ప్రస్తుతం తన మేనత్త కుటుంబం మాత్రమే ఉంది.. దీంతో కుటుంబ సభ్యులను కలవాలని ఎంతో ఆశతో రాగా అందరూ చనిపోయారని తెలిసి వీరేష్ కథ విషాదంతో ముగిసింది.

## వీసాలు ఇస్తాం.. కానీ ఆ రూల్స్ పాటించే వారికే.. స్టూడెంట్ వీసాలను తిరిగి ప్రారంభించిన అమెరికా!

న్యూఢిల్లీ : ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతు చేపట్టిన తర్వాత దేశంలో కీలక మార్పులు తీసుకువచ్చారు. ముఖ్యంగా దేశంలోని అక్రమ వలసదారులను తరిమేయడంతో పాటు చదువు పేరుతో వచ్చి అక్కడ జాబ్స్ చేస్తున్న వారిపై కొరడా జులిపించాడు. ఆ తర్వాత స్టూడెంట్ వీసాల జారీ ప్రక్రియను నిలిపివేశారు. అయితే తాజాగా ఈ స్టూడెంట్ వీసాల జారీ ప్రిక్రియను పుణఃప్రారంభిస్తూ.. స్టూడెంట్ వీసాపై అమెరికా వచ్చే విధ్యార్థులకు కొన్ని కీలక హెచ్చరికలు ట్రంప్ స్కార్ జారీ చేసింది. దీనిపై అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మిగ్నాన్ హ్యూస్టన్ మాట్లాడుతూ.. తమ దేశంలో చదువుకునేందుకు వచ్చే వారికి ఇప్పుడు స్టూడెంట్ వీసాల అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కానీ విద్యార్థులు కొన్ని విషయాలను మాత్రం స్పష్టంగా గుర్తించుకోవాలని తెలిపారు. అయితే అమెరికా వచ్చే విద్యార్థులు ఏ ఉద్దేశంతో అయితే వీసాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారో, ఇక్కడికి వచ్చిన తర్వాత ఆ పని కోసం మాత్రమే మీవీసాను ఉపయోగించుకోవాలని తెలిపారు. అలా కాకుండా చదువును మధ్యలో వదిలేయడం, లేదా క్యాంపస్‌లలో విధ్వంసానికి పాల్పడటం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని ఆమె చెప్పుకొచ్చారు. అంతేకాకుండా దేశ జాతీయ భద్రత, వలస చట్టాలను దృష్టిలో ఉంచుకునే తమ విధానాలు ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు కేవలం అమెరికా పౌరులకు మాత్రమే కాకుండా, స్టూడెంట్ వీసాపై ఇక్కడికి వచ్చి వారితో కలిసి చదువుకునే ఇతర దేశాల విద్యార్థుల భద్రతకు కూడా అవసరమని ఆమె తెలిపారు.

### సోషల్ మీడియాపై కఠిన నిఘా..

గత రెండు నెలల క్రితం నిలిపివేసిన స్టూడెంట్ వీసాల జారీ ప్రక్రియను తిరిగి ప్రారంభించిన అమెరికా.. అక్కడికి వచ్చి విద్యార్థుల సోషల్ మీడియాపై కొన్ని షరతలును విధించింది. కొత్తగా వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తమ అన్ని సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను తప్పనిసరిగా 'పబ్లిక్‌లో ఉంచుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నిబంధనను పాటించకుండా.. ఎవరైనా తమ ఖాతాలను ప్రైవెట్‌లో ఉంచుకుంటే వారి దరఖాస్తులను తిరస్కరించడమే కాకుండా, భవిష్యత్తులో వారు అమెరికాకు వచ్చే అవకాశాలను కూడా కోల్పోతారని తేల్చిచెప్పింది. అంతేకాకుండా విద్యార్థి వీసాలకు కూడా నిర్దిష్ట కాలపరిమితి విధించాలని అమెరికా యోచిస్తోంది. అందుకోసం డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెూంల్యాండ్ సెక్యూరిటీ కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. దీంతో ఈ ఆంక్షలు విదేశీ విద్యార్థుల్లో కొత్త ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే ఎఫ్-1, జె-1 వీసాలపై




అమెరికాలో ఉంటున్న విద్యార్థులపై ప్రత్యక్ష ప్రభావం పడే అవకాశం ఉంది. ఒక వేలా ఈ విధానాన్ని కనుక అమెరికా ప్రభుత్వం అమల్లోకి తీసుకొస్తే వీసా గడువు ముగిసిన ప్రతిసారీ విద్యార్థులు పొడిగింపు కోసం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ ప్రతిపాధనపై ఇంకా చర్చలు మాత్రమే జరుగుతున్నాయి.

## వామ్మో.. ఇదేం చేపరా సామీ.. ఏకంగా పడవంతుంది..!



అమరావతి :మత్స్యకారులకు జీవనాధారం ఆ గంగమ్మ తల్లి ఒడి..ఆ దేవత వారిని ఎప్పుడు, ఏ విధంగా కరుణిస్తుందో.. ఎప్పుడు వరాలు కురిపిస్తుందో తెలియదు. వేటకు వెళ్ళిన మత్స్యకారులు తిరిగి ఇళ్లు చేరే వరకు వారి కుటుంబ మంతా బిక్కుబిక్కు మంటూ గడపాల్సిందే.. ఇక వేటలో వారికి చాలా సార్లు అంతంత మాత్రంగానే చేపలు పడుతుంటాయి. ఒక్కొక్కసారి తెలియకుండానే అతి భారీ చేపలు, వారి అదృష్టాన్ని మార్చేలా అరుదైన చేపలు కూడా వారి వలలో చిక్కుతుంటాయి. అలాంటి అరుదైన సంఘటన యానాంలో చోటు చేసుకుంది. యానాం గోదావరిలో మత్స్యకారుల వలకు భారీ టేకుచేప చిక్కింది. పొన్నమండ భీమరాజు బృందం పడవలో వేటకు వెళ్లగా జీఎంసీ బాలయోగి వారధి సమీపంలో 160 కిలోల బరువు, ఎనిమిది అడుగుల చుట్టుకొలత ఉన్న టేకు చేప వలలో పడింది. దానిని అతి కష్టంమీద ఒడ్డుకు చేర్చారు మత్స్యకారులు.. .సముద్రంలో మాత్రమే ఉండే ఈ చేప భైరవపాలెం మొగ ద్వారా గౌతమి గోదావరిలోకి వచ్చి ఉంటుందని మత్స్యకారులు అంటున్నారు.. . ఈ చేపను పొన్నమండ భద్రం వేలంలో రూ.17వేలకు దక్కించుకున్నారు.

## రాయచోటిలో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాల అరెస్ట్.. ఇళ్లలో ఉన్న వాటిని చూసి కంగుతిన్న పోలీసులు..

రాయచోటి : అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఉగ్రవాద కదలికలు తీవ్ర కలకలం రేపాయి. ఈ ప్రాంతంలో ఉగ్రమూకల కదలికలను గుర్తించిన తమిళనాడు యాంటీ టెర్రరిజం స్క్వాడ్ ఇటీవల ఇద్దరు ఉగ్రవాదులను అరెస్ట్ చేసింది. వారిని అదుపులోకి తీసుకున్న తర్వాత నిందితుల ఇళ్లలో తమిళనాడు పోలీసులు సోదాలు నిర్వహించారు. పోలీసుల సోదాల్లో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుల నివాసాల్లో భారీ పేలుళ్లకు ఉపయోగించే..పేలుడు పదార్థాలు, డిటోనేటర్లు, వాకీటాకీలు, పేలుడుకు వాడే వైర్లు లభ్యమైనట్లు తెలుస్తుంది. పట్టుబడిన ఇద్దరు ఉగ్రవాదులలో ఒకరు అబూబకర్ సిద్దిక్, మహమ్మద్ అలీగా తమిళనాడు పోలీసులు గుర్తించారు. అయితే వీరు తమిళనాడులో మారు పేర్లతో తిరుగుతున్నట్టు పోలీసులు గుర్తించారు. అక్కడ అబూబకర్ సిద్దిక్ తన పేరును అలియాస్ నాగూర్‌గా, మహమ్మద్ అలీ తన పేరును మేళపలయంగా చెప్పుకొని తిరుగుతున్నట్టు పోలీసులు పసిగట్టారు. అయితే ఈ ఇద్దరు ఉగ్రవాదులు గత పదేళ్ళ క్రితం రాయచోటి ప్రాంతానికి ఇక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకున్నట్టు పోలీసుల విచారణలో వెల్లడైంది. అయితే రాయిచోటికి వచ్చిన తరువాత తమపై ఎలాంటి అనుమానం రాకుండా ఉండేందుకు.. స్థానికంగా ఉన్న పేద మహిళలను ఎంచుకొని వారిని వివాహం చేసుకున్నట్లు కూడా తెలుస్తుంది. కాగా తాజాగా విరి కదలికలను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని



వారి నుంచి ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మొబైల్ ఫోన్లోని డేటా ఆధారంగా వారు ఎవరితో ఎక్కువసేపు మాట్లాడారు, వారు ఇక్కడకు ఎవరి ద్వారా వచ్చారు, వారికి ఎవరికి సహాయం చేస్తున్నారు అనే విషయాలపై పోలీసులు ఆరాతీస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో అరెస్ట్ అయిన ఇద్దరు ఉగ్రవాదులను తమిళనాడు యాంటీ టెటరిజం స్క్వాడ్ పోలీసులు తమిళనాడులోని న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు. అయితే వీరు పాల్గొన్న ఉగ్ర దాడి విషయాలను పరిశీలిస్తే 1995లో చెన్నై చింతాద్రిపేటలో హిందూ మున్నాని కార్యాలయంలో బాంబు పేలుడు , 1995లో నాగూరులో పార్సిల్ బాంబు పేలుడు అందులో తంగం అనే వ్యక్తి మరణం , 1999లో చెన్నై, తిరుచ్చి, కోయంబత్తూరు, కేరళ ప్రాంతాలలోని ఏడు చోట్ల బాంబులు ఉంచిన సంఘటనలో వీరు నిందితులుగా ఉన్నారు. అంతేగాక చెన్నైలో పోలీస్ కమిషనర్ కార్యాలయం లక్ష్యంగా బాంబులు కూడా పెట్టినట్లు సమాచారం. 2011లో మధురైలో ఎల్కే అద్వానీ రథయాత్ర సమయంలో పైపు బాంబుకు సంబంధించి వీరు నిందితులుగా ఉన్నారు. అంతే కాకుండా 2012లో వెల్లూరులో డాక్టర్ అరవింద రెడ్డి హత్య, 2013లో బెంగళూరు మల్లేశ్వరం లోని బిజెపి కార్యాలయం సమీపంలో బాంబు పేలుడు కేసులో కూడా వీరు నిందితులగా ఉన్నారు . వీరు ఇరువురు 1995 సంఘటన తర్వాత అజ్ఞాతంలోకి వచ్చేసి రాయచోటి ప్రాంతంలోని కొత్తపల్లి ప్రాంతానికి చేరుకొని అక్కడ నివాసం ఉంటున్నారు. అయితే వీరికి అక్కడికి రావడానికి సహకరించింది ఎవరు? వీరు అక్కడికి వచ్చిన తరువాత కూడా ఎటువంటి ఉగ్ర కార్యకలాపాలు నిర్వహించారు అనే దానిపై పోలీసులు ఆరాతీస్తున్నారు. అయితే వీరి ఇరువురు కొత్తపల్లి ప్రాంతంలో దొరకడంతో స్థానికంగా ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వీరే కాకుండా మరో వ్యక్తి కూడా రాయచోటి ప్రాంతంలో ఉన్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# India, US Likely to Finalize Interim Trade Deal Within 48 Hours

India and the United States are close to finalizing an interim trade deal within the next 48 hours, as negotiations continue in Washington, NDTV reported citing sources.India's trade team extended its stay in the US capital last week to resolve key sticking points, aiming to secure an agreement before the July 9 deadline-when a temporary pause on US tariffs is set to expire.According to an NDTV Profit report, discussions have narrowed to mutual tariff reductions or eliminations, with officials urging both nations to prioritize lowering overall duty barriers.Ajay Sahai, CEO of the Federation of Indian Export Organisations (FIEO), expressed optimism, stating: "Our estimate is that once the Interim India-US Trade Deal is finalized, Indian exports to the US will double within the next three years."The negotiations have faced hurdles, particularly in agriculture and dairy. The US is pushing for expanded market access for its farm products, including apples, tree nuts, and genetically modified crops-a move aimed at reducing its trade deficit with India.Richard Rossow, an expert on India's economy at Washington's Center for Strategic and International Studies, told the BBC: "First on the list is US access to the Indian market for basic agriculture products. India will need to protect its basic agriculture sector for economic



and political reasons."The talks carry high stakes, as failure could trigger the return of steep reciprocal tariffs. A major pressure point is the looming expiration of a 90-day pause on a 26% tariff hike-a holdover from the Trump administration's earlier trade policies.A senior official told ANI: "The failure of these trade discussions would trigger the immediate reimplementation of the 26% tariff structure."In exchange for concessions, India is seeking better access for its labor-intensive exports, critical for job creation. Key sectors include textiles, garments, gems and jewelry, leather goods, and select agricultural products like shrimp, oilseeds, grapes, and bananas.While the immediate goal is an interim deal to avert tariff escalations, both nations are also working toward a more comprehensive Bilateral Trade Agreement (BTA). The first phase of this broader pact is tentatively expected by fall 2024, with an ambitious target to more than double bilateral trade-from the current $191 billion to $500 billion by 2030.

# Bullets in the Temple




In what appears to be a deeply troubling hate crime, the ISKCON Sri Sri Radha Krishna Temple in Spanish Fork, Utah - a beloved spiritual and cultural landmark - was riddled with 20 to 30 bullets over multiple nights, while devotees and guests were inside. The attack caused significant structural damage, shattering windows and mutilating the temple's ornate hand-carved arches, a centerpiece of the annual Holi Festival.While authorities continue to investigate the motive, the incident bears the grim markings of a hate-fuelled act of violence - and it's not the first.Bullets in the Temple Should the Utah ISKCON Shooting Should Alarm the Indian-American CommunityJust months ago, the BAPS Swaminarayan Mandir in Chino Hills, California, was defaced with anti-Hindu graffiti, coinciding with pro-Khalistan agitation. Now, with bullets flying into sacred spaces, the violence has taken a more direct, chilling turn.This pattern is especially concerning for the Indian diaspora in the United States, which has long viewed America as a beacon of multicultural acceptance. For Indian-Americans - the second-largest immigrant group in the U.S. - such attacks shake the very foundations of belonging and safety. The fact that devotees were present during the gunfire amplifies the threat: this was not just vandalism - it was a potential mass casualty narrowly averted.While Canada has seen a more pronounced trend of targeted attacks on Hindu temples, often politically motivated, such brazen acts are still relatively rare in the U.S. Yet their increasing frequency signals a disturbing shift - one where Hinduphobia is no longer confined to online trolling or fringe propaganda, but is manifesting as real-world violence.It also reflects a broader societal malaise: the rise of identity-based extremism, polarised narratives, and a growing tolerance for religiously-motivated hate. Whether fueled by geopolitical spillovers or domestic misinformation, the message is the same - and it's dangerous.The Consulate General of India in San Francisco rightly condemned the incident and urged swift action. But words must translate into protection, and authorities must recognise this not as isolated vandalism, but as part of an emerging pattern targeting Indian and Hindu institutions.As temples become targets, it is not just structures that are under attack - it's the very idea of pluralism and peaceful coexistence in American society.For the Indian-American community, the Utah shooting is a wake-up call - not just to demand justice, but to insist on recognition, protection and respect in the land they now call home.

# Karnataka CM Siddaramaiah Says His Govt Is Stable, Will Continue To Lead For 5 Years

Karnataka Chief Minister Siddaramaiah has made it clear that he will continue as CM for the full five-year term. He dismissed rumours about a possible leadership change, asking reporters, "Why do you have doubts? I will continue as Chief Minister." He also took a dig at the BJP and JD(S), saying, "Are they the Congress high command?"Deputy Chief Minister DK Shivakumar also said he fully supports Siddaramaiah. "What option do I have? I have to stand by him and support him," he said. He added that all decisions will be made by the Congress high command and he will follow their instructions.After the Congress won the May 2023 Assembly elections, some supporters of Shivakumar had wanted him to become Chief Minister. But Siddaramaiah got the support of most MLAs and was chosen as CM. Shivakumar accepted the post of Deputy CM and KPCC President. Even now, some Congress MLAs openly support Shivakumar. One of them, Iqbal Hussain, said that 100 out of 138 Congress MLAs support Shivakumar. He warned that ignoring this could hurt the party in the future.Shivakumar responded by saying there is no problem in the party and that responsibilities are being shared among MLAs. He said that notices were given to those making public statements without permission, including Iqbal Hussain. Siddaramaiah, during a visit to Mysuru, said the government is strong



and will last five years. He compared it to a "bande" (rock) to show it is solid and steady.State Minister Priyank Kharge also said there is no discussion about changing the leadership. "There is nothing on the table right now," he said.

# Muharram 2025 Date: When is Muharram 2025 Fesitval, July 6 or 7? Find Out

Muharram, the first month of the Islamic lunar calendar, signifies the start of the Hijri New Year. In 2025, it commenced in India on Friday, June 27, after the crescent moon was sighted on June 26. This was confirmed by the Masjid-e-Nakhoda Markazi Rooyat-e-Hilal Committee. The 10th day, known as Ashura, will be observed on Sunday, July 6, and is a gazetted holiday in India.On Ashura, all government offices, schools, banks, and stock exchanges like BSE and NSE will remain closed. This day is significant for both Sunni and Shia Muslims. For Shia Muslims, Muharram is a period of mourning for Hazrat Imam Hussain's martyrdom in the Battle of Karbala in 680 AD. His sacrifice for justice is honoured throughout this sacred month.Muharram holds deep spiritual importance as the second-holiest month after Ramadan. Sunni Muslims also observe this time with solemnity. They commemorate Ashura by fasting, offering prayers,



and giving charity. It is believed that several historical events occurred on this day, including Prophet Moses' parting of the Red Sea.In India, Muharram is observed with great reverence. Shia communities participate in majlis (gatherings), recite elegies (marsiyas), and hold processions. Many engage in self-flagellation to symbolise grief and solidarity with Imam Hussain's suffering. Sunni Muslims mark the day with voluntary fasting and special prayers.Due to large gatherings and the sensitive nature of observances, Indian authorities have heightened security measures for Muharram 2025. In Uttar Pradesh's Sambhal district alone, over 900 individuals are under preventive restrictions. DGP Rajeev Krishna has instructed police units to deny permissions for new routes or unauthorised practices during Muharram.The display of weapons is banned during these observances. Strict surveillance through CCTV and drones has been ordered to maintain communal harmony across various states. These measures aim to ensure safety while respecting religious sentiments during this significant period.Ashura 2025 will be observed on Sunday, July 6 across India. This day holds profound emotional and spiritual significance for Muslims worldwide. It serves as a reminder of sacrifice, justice, and unwavering faith that believers strive to uphold in their lives.

# Air India Cancels AI103 And AI104 Flights After Midway Glitch In Vienna



An Air India flight (AI103) from Delhi to Washington, DC was grounded in Vienna, Austria, on July 2, 2025, after a technical issue was discovered during a scheduled fuel stop. The problem was identified during routine ground checks and was serious enough to require immediate attention. However, due to the complexity of the issue and the time required for repairs, the airline cancelled the onward journey as a precautionary measure.All passengers were safely deboarded at Vienna International Airport, and no injuries were reported. Air India promptly issued a statement confirming that the technical issue could not be resolved on-site in a timely manner and that the safety of passengers remained the top priority.The airline added that it is working to make necessary arrangements for all affected passengers. These include rebooking options on alternative flights to their destinations or providing full refunds, depending on individual preferences. Assistance was also extended at the airport to ensure passengers were accommodated and informed.The aircraft will stay grounded in Vienna until the required maintenance work is completed and safety approvals are obtained.As a result of this disruption, the return flight AI104 from Washington, DC to Delhi, which was also scheduled to stop in Vienna, has been cancelled. Air India confirmed that passengers booked on this leg are being offered similar alternatives, including rebooking on other available flights or full refunds.The airline has apologized for the inconvenience and assured that it is coordinating closely with ground staff in Vienna to minimize passenger discomfort and resume normal operations as soon as possible. Travelers are advised to check the Air India website or contact the airline's support team for the latest updates regarding their flight status.

# JP Nikitha, Who Accused Watchman Ajith of Theft, Named In 2011 Cheating Case

Tamil Nadu Police Custody Death Of Ajith Kumar: In a development that could potentially shift the narrative in the case of Ajith Kumar's alleged custodial death, it has come to light that JP Nikitha-the woman who accused the temple watchman of theft-was previously named as one of six accused in a forgery and cheating case registered in 2011 at the Thirumangalam police station in Tamil Nadu.According to the First Information Report (FIR) filed by Thirumangalam police on May 10, 2011, six individuals-J. Sivagamani Ammal (60), her husband Jeyaperumal (65), their son J.P. Kaviyarasu alias J. Vaibhav Saran, daughter-in-law K. Sugadevi (29), daughter J.P. Nikitha, all residents of J.P. Gardens in Vilangudi, Tirumangalam, along with Bhagat Singh (32) from the same area-were listed as accused in a case of cheating, The Hindu reported.The complaint, filed by S. Rajangam (65) from Tirumangalam, stated that he and two relatives were promised government jobs in exchange for money. "J.P. Kaviyarasu, saying that he was close to the Personal Assistant of the Deputy Chief Minister of Tamil Nadu, promised the complainants that they would be provided government jobs if they were ready to pay him," the FIR read.The accused allegedly demanded ?9 lakh for securing a teacher's post and ?7 lakh for a Village Administrative Officer position. The complainant handed over a total of ?16 lakh to the accused over several dates between December 21, 2010, and February 2, 2011, the FIR noted.

# INDIA Bloc Leaders Meet EC, Oppose SIR Of Electoral Rolls In Bihar

Leaders of several INDIA bloc parties met the Election Commission over the Special Intensive Revision (SIR) of electoral rolls in Bihar and raised their concerns Leaders from 11 parties, including the Congress, RJD, CPI(M), CPI, CPI(ML) Liberation, NCP-SP and Samajwadi Party met Chief Election Commissioner Gyanesh Kumar and other election commissioners, objecting to the special scrutiny being conducted just a few months ahead of the assembly election in the state.The INDIA bloc parties have been vocal in their opposition to the exercise of the Special Intensive Revision, which has already started in Bihar, and is to be carried out in five more states - Assam, Kerala, Puducherry, Tamil Nadu and West Bengal - that are going to polls next year.Briefing media after the meeting, Congress leader Abhishek Singhvi said they also protested against the new directive of the poll panel for entry to the Election Commission premises that asks only party presidents to appear before it."For the first time, we were given rules to enter the EC. For the first time we were told only party chiefs can go. Such restriction means necessary dialogue between political parties and EC can't happen," Singhvi said."We had given a list, no unauthorised person was allowed. Forcing parties to allow only two people is unfortunate," he said, adding that some senior leaders had to wait for three hours.Singhvi added that they raised several issues regarding the SIR exercises."We asked since last revision, four or five elections have been held in Bihar. The SIR of 2003 was held one year before the Lok Sabha election, it was 24 months before Bihar assembly poll," he said, adding that there are little under eight crore voters in Bihar.RJD leader Manoj Jha questioned if the exercise was about disenfranchsing people."If you interfere with one person one vote, we will take action," he said."Are you trying to find 'doubtful voters in Bihar?" he questioned and also said they raised the issue of the documents being asked for the revision.CPI(ML) Liberation leader Dipankar Bhattacharya said 20 per cent people in Bihar migrate outside the state for work. "The EC says you will have to be ordinary residents. So those migrant workers are not voters for EC in Bihar. We said the poor will not have these certificates," Bhattacharya said.The Election Commission of India (ECI) has issued instructions to carry out a Special Intensive Revision in Bihar to weed out ineligible names and ensure all eligible citizens are included in the electoral roll, allowing them to exercise their franchise in the polls slated later this year.The poll panel has said it has taken additional steps in the intensive revision to ensure illegal migrants do not get enrolled in the voters list.



# A Matter Of Pride: PM Modi Receives Prestigious Order of The Star of Ghana Award

Prime Minister Narendra Modi was honoured with The Officer of the Order of the Star of Ghana, on Thursday.After receiving Ghana's highest civilian award, PM Modi thanked the Ghanaian President for the honour and called it a "matter of immense pride"."It is a matter of immense pride and honour for me to be conferred with Ghana's highest honour... I express my deep gratitude to President Mahama, the Government of Ghana and the people of Ghana. I humbly accept this honour on behalf of 1.4 billion Indians," PM Modi stated.The Prime Minister said he dedicated the award to the youth of both countries. "I dedicate this award to the aspirations of our youth, their bright future, our rich cultural diversity and traditions and the historic ties between India and Ghana," he said.The award was presented during PM Modi's visit to Ghana, the first by an Indian Prime Minister in more than 30 years.Before being conferred with the award, PM Modi held talks with President Mahama where the two leaders agreed to elevate their relationship to a "Comprehensive Partnership". As part of this decision, both countries will increase cooperation in defence and security under the principle of "Security through Solidarity". PM Modi described India as a "co-traveller" in Ghana's journey toward "nation-building"."The President and I have agreed to elevate our bilateral relationship to the level of a 'Comprehensive Partnership'. India is more than just a partner; it stands as a co-traveller in Ghana's journey toward nation-building," he stated."In the



defence and security sector, we will progress with the guiding principle of 'Security through Solidarity.' Collaboration will be strengthened in key areas such as armed forces training, maritime security, defence supply chains, and cybersecurity," PM Modi claimed.India will set up a Skill Development Centre for vocational education and support Ghana's 'Feed Ghana' programme. "Today, we have decided to double the ITEC and ICCR scholarships for Ghana. Work will be done to establish a Skill Development Centre for vocational education of youth," PM Modi added."In the agricultural sector, we would be happy to cooperate with President Mahama's 'Feed Ghana' program. Through Jan Aushadhi Kendra, India proposes to provide 'affordable healthcare, reliable care' to the citizens of Ghana. We discussed cooperation in vaccine production," he stated.The Indian PM announced that India aims to double its trade with Ghana within the next five years and will share its digital payments platform, Bharat UPI."We have made the decision to double our trade in the next five years. In the FinTech sector, Bharat UPI will provide the digital payment experience to Ghana," he stated. He also emphasized the importance of enhanced cooperation in counter-terrorism initiatives."We are united in acknowledging terrorism as a significant threat to humanity. We express our sincere appreciation to Ghana for its invaluable support in combating terrorism. In this context, we have committed to further strengthening our collaborative efforts in counter-terrorism," he remarked.President Mahama welcomed PM Modi to Ghana, noting that the visit symbolizes the robust historical relationship between the two nations."This visit serves as a testament to the deep-rooted historical connections between Ghana and India, established through the visionary leadership of Ghana's first President Kwame Nkrumah and India's former Prime Minister Pandit Jawaharlal Nehru, as well as the continually strengthening bonds of friendship and cooperation that benefit our two sister countries," he stated.He mentioned that the discussions encompassed critical sectors such as agriculture, energy, manufacturing, infrastructure, healthcare, and human resources.This marks the first visit by an Indian Prime Minister to Ghana in over thirty years. The journey is anticipated to strengthen the India-Ghana partnership and signifies New Delhi's ongoing commitment to Africa and the Global South.










## రెండో టెస్ట్‌లో సాయి సుదర్శన్‌ను తొలగించడానికి అసలు కారణం ఇదే!



భారత్, ఇంగ్లాండ్ మధ్య జరగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో తమిళనాడు ఆటగాడు సాయి సుదర్శన్‌కు అవకాశం ఇవ్వకపోవడం అనేక ప్రశ్నలను లేవనెత్తింది. ఈ సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో మాత్రమే అతను అరంగేట్రం చేయగా.. రెండో మ్యాచ్‌లోనే అతనికి అవకాశం ఎందుకు నిరాకరించబడిందనే ప్రశ్నకు చాలా మంది సమాధానం వెతుకుతున్నారు. మొదటి మ్యాచ్‌లో సాయి సుదర్శన్ మొదటి ఇన్నింగ్స్‌లో ఒక్క పరుగు కూడా చేయలేదు. రెండో ఇన్నింగ్స్‌లో 30 పరుగులు మాత్రమే చేశాడు. అయినప్పటికీ అరంగేట్రం చేసిన ఆటగాడు అనే ప్రాతిపదికన సాయి సుదర్శన్‌కు మరొక అవకాశం ఇవ్వబడుతుందని అభిమానులు ఊహించారు. కానీ అతడికి రెండో మ్యాచ్‌లో అవకాశం లభించలేదు. సాయి సుదర్శన్ స్థానంలో సుమారు 8 సంవత్సరాల తర్వాత భారత జట్టులో తిరిగి చోటు దక్కించుకున్న కరుణ్ నాయర్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. సాయి సుదర్శన్‌ను జట్టు నుంచి తొలగించడానికి ఇదే కారణంగా చెప్పబడుతోంది. కరుణ్ నాయర్ సాధారణంగా మూడు లేదా నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయగలడు. ఓపెనర్‌గా కూడా ఆడాడు. అయితే, మొదటి టెస్ట్ మ్యాచ్‌లో కరుణ్ నాయర్ బ్యాటింగ్ ఆర్డర్‌లో ఆరవ స్థానంలోనే క్రీజులోకి వచ్చాడు. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ ఓపెనర్లుగా ఉండగా.. మూడో స్థానంలో సాయి సుదర్శన్, నాలుగో స్థానంలో శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ చేశారు. ఐదో స్థానంలో రిషబ్ పంత్ క్రీజులోకి వచ్చాడు. కాబట్టి ఈ బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయలేకపోవడం వల్ల కరుణ్ నాయర్‌కు ఆరో స్థానంలోనే చోటు లభించింది. సాయి సుదర్శన్ ఇంతకు ముందు మిడిల్ ఆర్డర్‌లో ఆడింది లేదు. ఈ నేపథ్యంలో కరుణ్ నాయర్‌కు అనుకూలమైన స్థానంలో బ్యాటింగ్ చేసే అవకాశం ఇవ్వాలంటే సాయి సుదర్శన్‌ను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా వెనుక వరుసలో ఆల్‌రౌండర్లను చేర్చాలని కూడా ప్లాన్ ఉండటం వల్ల ఇది అమలు చేయబడింది. దాని ప్రకారం, సాయి సుదర్శన్‌ను తొలగించగా.. మూడో స్థానంలో కరుణ్ నాయర్ క్రీజులోకి వచ్చాడు. ఆరో స్థానంలో ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని చేర్చారు. అయితే, ఈ ప్రణాళిక పెద్దగా పని చేయలేదు. రెండో టెస్ట్ మ్యాచ్ మొదటి రోజు ఆటలో కరుణ్ నాయర్ 31 పరుగులు మాత్రమే చేశాడు. ఆరో స్థానంలో వచ్చిన నితీష్ కుమార్ రెడ్డి ఒక పరుగు మాత్రమే చేసి ఔటయ్యాడు. అయినప్పటికీ, ఈ మొదటి రోజు ఆటలో యశస్వి జైస్వాల్ 87 పరుగులతో, శుభమన్ గిల్ 114 పరుగులతో రాణించారు. శుభమన్ గిల్ చివరి వరకు క్రీజులో నిలబడ్డాడు. రవీంద్ర జడేజా 41 పరుగులతో క్రీజులో ఉన్నాడు. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి భారత జట్టు ఐదు వికెట్ల నష్టానికి 310 పరుగులు చేసింది. రిషబ్ పంత్ 25 పరుగులు మాత్రమే చేశాడు.

## చరిత్ర సృష్టించిన శుభ్‌మన్ గిల్.. కెప్టెన్‌గా వరల్డ్ రికార్డ్!

టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చరిత్ర సృష్టించాడు. ఇంగ్లండ్ గడ్డపై వరుసగా రెండు శతకాలు నమోదు చేసిన అత్యంత పిన్న ఆసియా కెప్టెన్‌గా నిలిచాడు. 25 ఏళ్ల 297 రోజుల వయసులోనే శుభ్‌మన్ గిల్ .. ఇంగ్లీష్ గడ్డపై వరుసగా రెండు సెంచరీలు సాధించాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో శతకం సాధించడం ద్వారా శుభ్‌మన్ గిల్ ఈ ఘనతను అందుకున్నాడు. ఇంగ్లండ్ పర్యటనతోనే టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన శుభ్‌మన్ గిల్ తొలి టెస్ట్‌లోనే సెంచరీతో సత్తా చాటాడు. రెండో టెస్ట్‌లోనూ అదే జోరును కొనసాగించిన గిల్.. 199 బంతుల్లో మూడుంకెల స్కోర్ అందుకున్నాడు. శుభ్‌మన్ గిల్ కన్నా ముందు సౌతాఫ్రికా దిగ్గజం గ్రేమ్ స్మిత్ పర్యాటక జట్టు కెప్టెన్‌గా 22 ఏళ్ల 180 రోజుల వయసులో ఇంగ్లండ్ గడ్డపై రెండు సెంచరీలు నమోదు చేశాడు. 2003లో సౌతాఫ్రికా.. ఇంగ్లండ్ పర్యటనలో అతను ఈ ఫీట్ సాధించాడు. ఈ జాబితాలో గ్రేమ్ స్మిత్(2), శుభ్‌మన్ గిల్(2) తర్వాత జావెద్ బుర్కీ(పాకిస్థాన్), బిల్లీ(ఆస్ట్రేలియా) ఒక్కో సెంచరీతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇంగ్లండ్ గడ్డపై ఒకటి కంటే ఎక్కువ సెంచరీలు నమోదు చేసిన మూడో భారత కెప్టెన్ గిల్ నిలిచాడు. అతని కంటే ముందు మహమ్మద్ అజారుద్దీన్, విరాట్ కోహ్లీలు కెప్టెన్‌గా రెండేసి సెంచరీలు నమోదు చేశారు. ఇంగ్లండ్ గడ్డపై వరుసగా సెంచరీలు నమోదు చేసిన మూడో భారత కెప్టెన్‌గా గిల్ నిలిచాడు. అతని కన్నా ముందు అజారుద్దీన్ (1990లో), విజయ్ హజారే(1952) ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో తొలి రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 85 ఓవర్లలో 5 వికెట్లకు 310 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(216 బంతుల్లో 12 ఫోర్లతో 114 బ్యాటింగ్) అజేయ శతకం చెలరేగగా.. యశస్వి జైస్వాల్(107 బంతుల్లో 13 ఫోర్లతో 87) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. క్రీజులో శుభ్‌మన్ గిల్‌తో పాటు రవీంద్ర జడేజా(67 బంతుల్లో 5 ఫోర్లతో 41 బ్యాటింగ్) ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్(2/59) రెండు వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్, బెన్ స్టోక్స్, షోయబ్ బషీర్ తలో వికెట్ తీసారు. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయినా.. యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా సూపర్ బ్యాటింగ్‌తో తొలి రోజు ఆటలో టీమిండియా గట్టెక్కింది.

## జై హనుమాన్ ట్రీట్‌కు రెడీనా?



తేజా సజ్జ, ప్రశాంత్ వర్మ కలయికలో వచ్చిన హను మాన్ సినిమాకు సీక్వెల్ గా జై హనుమాన్ ను అనౌన్స్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అనౌన్స్ అయితే చేశారు కానీ ఆ తర్వాత ఈ సినిమా నుంచి ఎలాంటి డెవలప్‌మెంట్ కనిపించలేదు. అందరూ ఎంతో కాలంగా వెయిట్ చేస్తున్న జైహనుమాన్ నుంచి ఓ కొత్త డెవలప్‌మెంట్ కనిపిస్తోంది. జై హనుమాన్ లో కన్నడ స్టార్ రిషబ్ శెట్టి లీడ్ రోల్ లో నటిస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే వెల్లడించారు. తాజా సమాచారం ప్రకారం, జులై 7న రిషబ్ శెట్టి పుట్టిన రోజు సందర్భంగా జై హనుమాన్ నుంచి ఓ స్పెషల్ ట్రీట్ ఇవ్వాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఈ ట్రీట్ వీడియో రూపంలో ఉంటుందని కూడా అంటున్నారు. అంటే చిన్న వీడియో గ్లింప్స్ లేదా టీజర్ అయుండొచ్చు. జులై 7న రిషబ్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ ఈ వీడియోను రిలీజ్ చేయాలని చూస్తున్నారట. అయితే ఈ వార్తకు సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. టి సిరీస్ భూషణ్ కుమార్ సమర్పణలో తెరకెక్కుతున్న జై హనుమాన్ సినిమాను ప్రశాంత్ వర్మ చాలా గ్రాండ్ గా తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కానున్న ఈ సినిమాలో తేజ సజ్జా కూడా ఓ పాత్ర చేస్తున్నట్టు గతేడాది ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కన్ఫర్మ్ చేశారు. కేవలం రూ. 40 కోట్ల బడ్జెట్ తో రూపొందిన హను మాన్ సినిమా 2024లో అత్యధిక కలెక్షన్స్ సాధించిన సినిమాగా నిలవగా, ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్ గా వస్తోన్న జై హనుమాన్ పై అందరికీ అంచనాలు భారీగా ఉండటం సహజం. జై హనుమాన్ సినిమా హనుమంతుడి గొప్పతనాన్ని తెలియచేస్తుందని మేకర్స్ గతంలోనే వెల్లడించారు. 2025లోనే జై హనుమాన్ రిలీజ్ అవుతుందని, హను మాన్ సినిమా క్లైమాక్స్ లో చెప్పినప్పటికీ, ఇప్పుడది జరిగేలా కనిపించడం లేదు. వాస్తవానికి జై హనుమాన్ సినిమా షూటింగ్ ఈ పాటికే ఆఖరి దశకు చేరుకోవాల్సింది కానీ రిషబ్ శెట్టి కాంతార: చాప్టర్1 పనుల్లో బిజీగా ఉండటం వల్ల జై హనుమాన్ కు వెయిటింగ్ ఎక్కువైంది. అక్టోబర్ 2న కాంతార చాప్టర్1 రిలీజ్ కానుంది. 2022లో కాంతార సినిమాతో హిందీ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకున్న రిషబ్, జై హనుమాన్ తో అన్ని భాషల ఆడియన్స్ ను ఆకట్టుకుని తన మార్కెట్ ను పెంచుకోవాలని చూస్తున్నారు.

## ఆ ఘనత సాధించిన తొలి భారతీయ నటిగా దీపికా



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండస్ట్రీలోకి అడుగు పెట్టినప్పటి నుంచే దీపికా బ్యాక్ టూ బ్యాక్ హిట్లతో తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఈ మధ్య వరుస వివాదాల్లో చిక్కుకుంటున్న దీపిక ఇప్పుడు ఓ గొప్ప ఘనతను అందుకున్నారు. బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తన నటనతో ఎంతో మంది అభిమానుల్ని సొంతం చేసుకున్న ఆమె అరుదైన గౌరవం పొందారు. హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్2026కు దీపికా పదుకొణె ఎంపికయ్యారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ను ఇచ్చింది. మోషన్ పిక్చర్స్ విభాగంలో దీపికా ఈ ఘనతను సొంతం చేసుకున్నారు. అయితే ఈ గౌరవమందుకున్న ఫస్ట్ ఇండియన్ యాక్టర్ దీపికా పదుకొణెనే కావడం విశేషం. ఈ లిస్ట్ లో డెమి మూర్, ఎమిలీ బ్లంట్, రాచెల్ మెక్‌ఆడమ్స్, స్టాన్లీ టక్కీ లాంటి హాలీవుడ్ యాక్టర్లతో పాటూ దీపికా పేరు కూడా ఉండటంతో ఆమె ఫ్యాన్స్ చాలా గర్వపడుతున్నారు. హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026కు 35 మంది ప్రతిభావంతులను ఎంపిక చేయగా, అందులో దీపికా పదుకొణె కూడా ఒకరు. వినోద రంగంలో చేసిన అపారమైన కృషికి గానూ వీరిని ఎంపిక చేసినట్టు హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్లడించింది. అయితే దీపికా కేవలం యాక్టింగ్ తోనే కాకుండా తన స్పీచులతోనూ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటూ ఉంటారనే సంగతి తెలిసిందే. 2018లో టైమ్స్ మ్యాగజైన్ రిలీజ్ చేసిన 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ జాబితాలో కూడా దీపికా చోటు దక్కించుకున్నారు. 2022లో ఫిఫా వరల్డ్ కప్‌ను ఆవిష్కరించి ప్రపంచం మొత్తాన్ని ఆకర్షించారు. 2023లో జరిగిన అకాడమీ అవార్డుల వేదికలో దీపిక ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ ను ఆడియన్స్ కు పరిచయం చేసిన సంగతి తెలిసిందే. ఇక దీపికా కెరీర్ విషయానికొస్తే 2006 లో ఇండస్ట్రీలోకి వచ్చిన దీపికా పదుకొణె 2017లో హాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఇక ప్రస్తుతం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్ లో తెరకెక్కనున్న సినిమాలో దీపికా హీరోయిన్ గా నటిస్తున్నారు. దీంతో పాటూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా రానున్న కల్కి2 సినిమాలో దీపికా ఓ కీలక పాత్ర పోషించనున్నారు.

## పొలిశెట్టి హిట్ మూవీకి సీక్వెల్..!

నవీన్ పొలిశెట్టిని నటుడిగా ఇండస్ట్రీకి, ప్రేక్షకులకు పరిచయం చేసిన సినిమా 'ఏజెంట్ సాయి శ్రీనివాస'. ఈ సినిమా కేవలం రూ. 1 కోటి బడ్జెట్‌తో రూపొందించిన ఈ సినిమా వరల్డ్ బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ. 20 కోట్ల వసూళ్లు నమోదు చేసిందని సమాచారం. నవీన్ పొలిశెట్టిలోని కామెడీ యాంగిల్‌తో పాటు, ఎమోషన్‌ను చక్కగా చూపించిన ఈ సినిమాలో హీరోయిన్‌గా శృతి శర్మ నటించిన విషయం తెల్సిందే. స్వరూప్ ఆర్ఎస్‌జే దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో నవీన్ పొలిశెట్టి ఒక ప్రైవేట్ డిటెక్టివ్ పాత్రలో కనిపించాడు. విభిన్నమైన కథ, కథనంతో ఈ సినిమా రూపొందించారు. ఈ సినిమా యూఎస్‌లో కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ మధ్య కాలంలో సూపర్ హిట్ సినిమాలకు సీక్వెల్స్ రావడం ట్రెండ్‌గా మారింది. అందుకే ఈ సినిమాకు కూడా సీక్వెల్‌ను రూపొందించే పనిలో ఉన్నారట. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం సీక్వెల్ కోసం స్టోరీ లైన్‌ను సిద్ధం చేశారని, ప్రస్తుతం పూర్తి



స్థాయి కథను డెవలప్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నవీన్ పొలిశెట్టి ఇప్పటికే సీక్వెల్‌కి ఓకే చెప్పడం జరిగింది. స్క్రిప్ట్ వర్క్ పూర్తి అయిన తర్వాత అధికారికంగా ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. మొదటి పార్ట్‌లో నటించిన నటీనటులు పలువురు సెకండ్ పార్ట్‌లో నటించబోతున్నారు. మొదటి పార్ట్‌తో పోల్చితే సెకండ్ పార్ట్ బడ్జెట్‌ను భారీగా పెంచబోతున్నారని తెలుస్తోంది. ఇన్వెస్టిగేషన్ డ్రామాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తుంది. హిట్ ఫ్రాంచైజీలో ఇప్పటి వరకు వచ్చిన సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. అందుకే ఈ సినిమా కూడా తప్పకుండా మంచి విజయాన్ని సొంతం చేసుకునే విధంగా చక్కటి ఇన్వెస్టిగేషన్ కథను రెడీ చేయాలని భావిస్తున్నారు. నవీన్ పొలిశెట్టికి మంచి క్రేజ్ ఉంది. ఆ క్రేజ్‌కు తగ్గట్లుగా యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ సబ్జెక్ట్‌ను రెడీ చేయాలని భావిస్తున్నారు. అతి త్వరలోనే సినిమాను అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. నవీన్ పొలిశెట్టి ప్రస్తుతం అనగనగా ఒక రాజు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌లో రూపొందుతున్న ఆ సినిమాలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటిస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సినిమా విడుదల కాబోతుంది. ఆ సినిమా తర్వాత నవీన్ పొలిశెట్టి నటించబోతున్న తదుపరి సినిమా ఏంటి అనే విషయమై క్లారిటీ రాలేదు. ఇలాంటి సమయంలో ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ సీక్వెల్ గురించి పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ ఏడాదిలో సీక్వెల్ సెట్స్ పైకి వెళ్లి, వచ్చే ఏడాదిలో సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. హిట్ సినిమాల సీక్వెల్స్‌కి ఖచ్చితంగా క్రేజ్ ఉంటుంది. కనుక ఆ క్రేజ్‌ను ఉపయోగించుకుని ప్రీ రిలీజ్ బిజినెస్ భారీగా చేసుకునే అవకాశం ఉంది. కనుక బడ్జెట్ విషయంలో నిర్మాతలు వెనక్కి తగ్గక పోవచ్చు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM